



పోస్టర్ స్టిక్కర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పరిహార(స)ం...

- పంట నష్ట పరిహారంలో అర్హులకు అన్యాయం
- ఐదెకరాల పరిమితితో తీవ్ర నష్టం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కరువు మండలాలకు సంబంధించిన పంట నష్ట పరిహారం పరిహాసంగా మారుతోంది. పంట నష్ట పరిహారంలో అర్హులకు అన్యాయం జరుగుతోంది. ఐదెకరాల పరిమితితో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పంట నష్టపరిహారం జాబితాలో చోటు దక్కించుకోలేక పోతున్నారు....



హోళగుంద మండలంలో గొర్రెలకు వదిలేసిన పంట (ఫైల్)

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని 22 మండలాలను కరువు మండలాలుగా, మరో రెండు మండలాలను మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించింది. కరువు మండలాలను ప్రకటించడంతో జిల్లాలోని కరువు మండలాల్లో పంట నష్టం వివరాలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధం చేశారు. రైతులకు పరిహారం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ పంట నష్టం వివరాల్లో పలు విచిత్రాలు కనిపిస్తున్నారు. అర్హులైన రైతులకు అన్యాయం జరిగేలా ఈ ప్రతిపాదనలు ఉన్నాయని రైతులు, రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 24 మండలాల్లోని 2,90,741 మంది రైతులకు 5,95,578.55 ఎకరాలకు సంబంధించి రూ.368.36 కోట్లు అవుతుందని జిల్లా అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అయితే ఈ పంట నమోదులో ఉన్న ఎకరాల కంటే పంట నష్టం వివరాల్లో తక్కువ ఎకరాలు ఉన్నట్లుగా చూపారు. జిల్లాలో అత్యధికంగా పండే పత్తి పంటను 5,07,059.7 ఎకరాల్లో పంట నమోదు చేయగా 4,09,129.75 ఎకరాలు మాత్రమే పంట నష్టపోయినట్లు పేర్కొన్నారు. వేరుశనగ పంట 62,481.78 ఎకరాల్లో సాగు కాగా 52,228.2 ఎకరాలనే పంట నష్టం వివరాల్లో నమోదు చేశారు. వరి 31,646.75 ఎకరాల్లో సాగు కాగా 9,575.95 ఎకరాలను మాత్రమే చూపించారు. కంది 90,578.92 ఎకరాల్లో సాగు కాగా 56,596.15 ఎకరాలనే నమోదు చేశారు. ఆముదం 51,436.22 ఎకరాల్లో సాగు కాగా 29,783.57 ఎకరాల్లోనే పంట నష్టం చూపించారు. సజ్జ 16,095.12 ఎకరాల్లో సాగు కాగా 7,968 ఎకరాల్లో పంట నష్టం నమోదు చేశారు. మొక్కజొన్న 14,602.22 ఎకరాల్లో సాగు కాగా 6,539.58 ఎకరాల్లోనే పంట నష్టం చూపించారు. కొర్ర 4,396.75 ఎకరాల్లో సాగు కాగా 2,920.6 ఎకరాల్లోనే పంట నష్టం నమోదు చేశారు. ప్రొద్దుతిరుగుడు 3,135.5 ఎకరాల్లో సాగు కాగా 2,414.15 ఎకరాల్లో పంట నష్టం చూపించారు.

సాగు తక్కువ..నష్టం ఎక్కువంట..

పంట నష్టం నమోదులో చిత్రవిచిత్రాలు చోటు చేసుకున్నాయి. ఈ పంట నమోదు ప్రకారం తక్కువ సాగైన పంటలను ఎక్కువ ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు పంట నష్టం వివరాల్లో చూపించారు. జిల్లా మొత్తంగా సోయాబీన్ సాగు 648.65 ఎకరాలు కాగా 13,821.12 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు నమోదు చేశారు. పొగాకు 368.2 ఎకరాల్లో సాగు కాగా 1,058.2 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లు చూపించారు.

పరిమితితో తీవ్ర అన్యాయం...

పంట నష్టం నమోదుకు ఐదెకరాల పరిమితిని పెట్టడంతో రైతులకు తీవ్ర అన్యాయం సంభవిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 65 వేల మందికి పైగా రైతులు పంట నష్టానికి నోచుకోలేదు. నష్టపోయిన పంటలకు సంబంధించి 41,360 మంది రైతులకు సంబంధించిన 96,207.5 ఎకరాలను కోత పెట్టి పంట నష్టం వివరాలను నమోదు చేశారు.

మండలాల వారీగా పంట నష్టం నమోదు ఇలా...

మండలం	రైతులు	నష్టం ఎకరాల్లో
ఆదోని	21,933	46,242,67
ఆలూరు	7,353	17,735.57
ఆస్పరి	16,570	41,533.75
సి.బెళగల్	13,043	20,122
చిప్పగిరి	2,643	6,966.15
దేవనకొండ	23,581	56,568.55
గోనేగండ్ల	15,374	28,769.87
గూడూరు	8,855	16,220
హాలహర్వి	4,163	10,229.22
హోళగుంద	8,819	21,643.45
కల్లూరు	11,515	20,930.7
కోడుమూరు	13,901	23,980.1
కోసిగి	12,230	23,743.5
కౌతాళం	17,882	40,618.07
క్రిష్ణగిరి	19,697	39,717.95
కర్నూలు అర్బన్	281	382.52
మద్దికెర	6,826	14,438.95
మంత్రాలయం	9,239	18,000.95
నందవరం	14,726	31,493.15
ఓర్వకల్లు	8,185	15,257.15
పత్తికొండ	12,919	27,744.6
పెద్దకడబూరు	9,962	16,562.22
వెల్దుర్తి	16,665	29,175
ఎమ్మిగనూరు	14,379	27,502.32

పరిమితిని పెంచాలి



ప్రభుత్వం ఐదు ఎకరాలకే పరిమితం చేయడంతో అర్హులైన రైతులు కూడా పరిహారం పొందలేకపోయారు. పన్నెండున్నర ఎకరాలకు పరిమితిని పెంచాలి. ఆ విధంగా చేస్తే అర్హులైన రైతులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుంది. కౌలు దారులందరినీ చేర్చి వారికి కూడా పరిహారం అందేలా చూడాలి. రైతు భరోసా కేంద్రాల్లో పరిహారం జాబితా పెట్టకపోవడం వల్ల ఎవరికి పరిహారం వచ్చిందనేది తెలీడం లేదు. జాబితాను వెంటనే సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల్లో పెట్టాలి.

- జి.రామకృష్ణ, రైతు సంఘం కర్నూలు జిల్లా కార్యదర్శి.

కార్మిక, కర్షక ఐక్యతను చాటుదాం

- 15న బహిరంగ సభను జయప్రదం చేయండి
- ఎఐకెఎస్ అఖిల భారత సమావేశాల పోస్టర్ స్టిక్కర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కార్మిక, కర్షక ఐక్యతను చాటే విధంగా కర్నూలు జిల్లాలో జరిగే ఎఐకెఎస్ అఖిల భారత కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేద్దామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి జె. నాగేశ్వర రావు పిలుపునిచ్చారు. ఈ నెల 15, 16, 17 తేదీలలో కర్నూలులో జరగబోయే అఖిల భారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సమావేశాల జయప్రదం కోరుతూ రూపొందించిన పోస్టర్ స్టిక్కర్‌ను కార్మిక, కర్షక భవన్‌లో ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ, సిఐటియు జిల్లా కార్యదర్శి జె. నాగేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. నాగేష్, ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాధాకృష్ణ, ప్రభాకర్, ఆటో వర్కర్స్ యూనియన్ ఓల్డ్ సిటీ కార్యదర్శి మైమూద్, న్యూ సిటీ అధ్యక్షులు హుస్సేన్ వలి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న పంటలకు మద్దతు ధరల చట్టం, సమగ్ర పంటల బీమా, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యుత్తు సంస్కరణల ద్వారా రైతాంగంపై వేసే భారాలపై కర్నూల్లో నిర్వహించబోయే అఖిలభారత సమావేశాల్లో చర్చలు చేయ బోతున్నారన్నారు. గడిచిన 9 సంవత్సరాల బిజెపి పాలన కాలంలో దేశవ్యాప్తంగా రైతులు అప్పుల పాలవుతున్నారని, సగటున ప్రతి రైతు కుటుంబానికి రూ.2.54 లక్షల రుణభారం రైతు కుటుంబాలను వెంటాడుతోందన్నారు. రైతులకు సంబంధించిన అన్ని రకాల రుణాలు మాఫీ చేసి, తద్వారా రైతుకు ధైర్యంగా మేము వ్యవసాయం చేయొచ్చని, ఎలాంటి ఇబ్బంది ఉండదు అనే ధైర్యాన్ని ఇచ్చేలాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించాలని ఎఐకెఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. 15న జరిగే బహిరంగ సభలో రైతులకు తోడుగా కార్మికులు, ఇతర శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ మాట్లాడుతూ ఎఐకెఎస్ జాతీయ సమావేశాల జయప్రదం కోరుతూ ఇప్పటికే గోడ రాతలు, ఒక రకం పోస్టర్, రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహించామని అందులో భాగంగానే ఈ రోజు పోస్టర్ స్టిక్కర్ను విడుదల చేశామన్నారు. జిల్లాలో కరువు తీవ్రత అధికంగా ఉందని, కరువు బారిన పడ్డ రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమవుతోందన్నారు. నష్టాన్ని లెక్కించడం 2 హెక్టార్లకు మాత్రమే పరిమితం చేశారని దాన్ని 5 హెక్టార్ల వరకు పరిమితిని పెంచాలన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జె.నాగేశ్వరరావు మాట్లాడుతూ కరువు తీవ్రతతో వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిందని, రైతుల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. వీటికి పరిష్కారం వెతికేందుకు కర్నూల్లో అఖిలభారత సమావేశాలు ఏఐకేఎస్ నిర్వహిస్తోందని, దానికి సిఐటియుగా సంపూర్ణ సంఘీభావాన్ని తెలియజేస్తున్నామన్నారు. ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ సమావేశాలకు సంపూర్ణ మద్దతును తెలియజేయడంతో పాటు 15న జరిగే బహిరంగ సభలో అన్నదాతలకు అండగా ఆటో కార్మికులంతా పాల్గొంటున్నామని తెలియజేశారు.

గోడౌన్ ఇన్‌ఛార్జీ నస్రీన్‌పై చర్యలు తీసుకోవాలి

- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని సివిల్ సప్లయి గోడౌన్ ఇన్‌ఛార్జీ నస్రీన్‌పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ కోరారు. శుక్రవారం జెసి నారపురెడ్డి మౌర్యను డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, నగర కార్యదర్శి హుస్సేన్ బాష, నాయకులు షాహిన్‌లు కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఖాద్రీ అనే రేషన్ డీలర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చెప్పిన విషయాలైన గోడౌన్ నుంచి షాపు నెంబర్ 113కు వెళ్లిన లారీ బియ్యం అక్రమంగా పక్కదారి పట్టించినట్లు అతను ఫొటోలు విడుదల చేయగానే తిరిగి ఆ బియ్యాన్ని గోడౌన్‌కు తీసుకొచ్చినట్లు తెలుస్తోందని తెలిపారు. గతంలో కూడా ఇన్‌ఛార్జీ నస్రీన్ అనేకసార్లు అవకతవకలకు పాల్పడినట్లు తెలుస్తుందని చెప్పారు. తెలియకుండా ఇంకా ఎన్ని బియ్యం బస్తాలను, ఇతర పౌర సరఫరాల శాఖ అందిస్తున్న సబ్సిడీ వస్తువులను, అంగన్వాడీలకు అందిస్తున్న పౌష్టికాహార కిట్లను పక్కదారి పట్టిస్తున్నారో విచారణ చేయాలని కోరారు. రేషన్ డీలర్లను బెదిరించిన, అక్రమంగా రేషన్‌ను తరలించడానికి ప్రయత్నించి దొరకగానే తిరిగి గోడౌన్‌కు తీసుకొచ్చిన గోడౌన్ ఇన్‌ఛార్జీ నస్రీన్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ దందాలో ఇంకా ఎవరైనా ఉన్నతాధికారులు భాగస్వామ్యం ఉందో లేదో విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. జెసి మాట్లాడుతూ... వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



జెసికి వినతిపత్రం అందజేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

తప్పుల్లేకుండా ఓటరు జాబితా

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సృజన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ఓటరు జాబితా సవరణలో భాగంగా తప్పులు లేకుండా ఓటర్ జాబితాలను తయారు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ భవనంలో అఖిలపక్ష పార్టీలతో ఓటరు జాబితాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. దాదాపు 3.81 లక్షల ఫారాలు సవరణ కోసం వచ్చాయని తెలిపారు. 18, 19 ఏళ్ల వయస్సు కలవారి ఫారాలు ఇప్పటివరకు 27 వేలు వచ్చాయని చెప్పారు. జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని తెలిపారు. ఈనెల 9న అర్ధరాత్రి వరకు ఆన్‌లైన్‌లో ఓటరు నమోదు, సవరణల కోసం నిర్ణీత ఫారం ద్వారా చేయించాలని పార్టీలను కోరారు. ఈనెల 22, 23లోపు అన్ని సవరణలూ పూర్తి చేసుకొని 27 నాటికి సంసిద్ధంగా ఉండాలని సూచించారు. డిఆర్ఓ కె.మధుసూదన్ రావు పాల్గొన్నారు.

అసైన్‌మెంట్ భూముల క్రమబద్ధీకరణకు చర్యలు

20 ఏళ్లు దాటిన అసైన్‌మెంట్ భూములను నిబంధనల ప్రకారం 22ఎ నుంచి తొలగించి క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. హౌసింగ్‌కు సంబంధించి మెగా కంప్లిషన్ డ్రైవ్‌లో భాగంగా గృహాలను పూర్తి చేయాలని తెలిపారు. ఈనెల 27లోపు అన్ని ఫారాలు డిస్పోజ్ కావాలని ఆదేశించారు. 18, 19 ఏళ్లకు సంబంధించి అర్హులైన ఓటర్లను స్వీప్ యాక్టివిటీస్ ఏ విధంగా చేసి ఎన్‌రోల్‌మెంట్ చేస్తున్నారని ప్రశ్నించారు. 'ఆడుదాం... ఆంధ్ర'కు సంబంధించి రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈనెల 15 నుంచి క్రీడలు మొదలవుతాయని, అందుకు తగ్గట్లుగా అన్ని చర్యలూ తీసుకోవాలని తెలిపారు. సచివాలయానికి క్రీడల మెటీరియల్ అందినట్లుగా అక్నాలెడ్జ్‌మెంట్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జడ్‌పి సిఇఒ నాసరరెడ్డిని ఆదేశించారు. జెసి నారపురెడ్డి మౌర్య అసైన్‌మెంట్, ఓటర్ల జాబితా అంశాలను గురించి కలెక్టర్‌కు వివరించారు.



రాజకీయ పార్టీల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన



విజేతలయిన విద్యార్థులలో కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, తదితరులు


డాక్టర్ కెవి సుబ్బారెడ్డి పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

నంద్యాల జిల్లాలో 5 ,6, 7 తేదీలో రీజనల్ మీట్ క్రీడల్లో డాక్టర్ కె వి సుబ్బారెడ్డి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. టేబుల్ టెన్నిస్‌లో విన్నర్‌గా వాలీబాల్‌లో రన్నర్స్‌గా , స్పోర్ట్స్‌లో హై జంప్ మొదటి స్థానం 400 మీటర్ల పరుగుపందెంలో రెండవ స్థానము, 800 మీటర్స్ లో రెండవ స్థానం, లాంగ్ జంప్‌లో రెండవ స్థానం, డిస్కస్ త్రో లో రెండవ స్థానము సాధించారు. శుక్రవారం కళాశాలలో క్రీడాకారులకు అభినందన సభ నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ విజయ లక్ష్మమ్మ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించాలని, క్రమశిక్షణతోపాటు శారీరకంగా మానసికంగా క్రీడలు తోడ్పడతాయని అన్నారు. ఇంకా ఎన్నో ఉన్నత స్థానాలని అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కళాశాల పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ విజయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్స్, రాజు, శివ, నరసింహులు పాల్గొన్నారు.

కంభదహాల్ మాజీ సర్పంచి మృతి

ప్రజాశక్తి-సి బెళగల్



మండలంలోని కంభదహాల్ మాజీ సర్పంచి మాధమ్మ (70)ఆకస్మికంగా మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరింది. 2014- 2019 కాలంలో సర్పంచిగా ఎన్నికై గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేశారు. ఆమె మరణం తెలుసుకొని పలువురు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

భూ కబ్జాదారుడి తోటలో ఇరిగేషన్ అధికారి తనిఖీ

ప్రజాశక్తి- సి బెళగల్

సి బెళగల్ మండలంలో భూ భకాసూరుడు సలీమ్ శంకర్ బాటలోనే నడుస్తున్న భూ కబ్జాదారుడు విశ్రాంత మత్స్యశాఖ ఉద్యోగి బారికి శ్రీనివాసులు పండ్లతోటలో ఇరిగేషన్ అధికారి సూర్యప్రకాష్ తనిఖీ చేశారు. శుక్రవారం బ్రాహ్మణదొడ్డి రెవిన్యూ శివారులో సర్వే నంబర్ 543 లో బాధితుడు మహేంద్ర ఫిర్యాదు మేరకు వెళ్లి పొలానికి ప్రభుత్వ కాల్వ పోరంబోకు భూమిలో వెళ్లానివ్వకుండా దౌర్జన్యం చేస్తున్నట్లు నివేదికలు తయారు చేశారు. అలాగే 20 ఎకరాలు ఆయన చేతిలో అన్యాక్రాంతమైనట్లు గుర్తించి సుమారు 5 చోట్ల కుంటలు తవ్వి అక్రమంగా మట్టిని అమ్ముకోవడం, ఎల్లెల్సి కాల్వకు గండి కొట్టి నీటిని అక్రమంగా నింపుకొని చేపలు పెంపకం, అక్రమంగా సాగు చేయడం పై అధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బాధితుడికి న్యాయం చేస్తామని హామీనిచ్చారు.

వెల్ఫేర్ బోర్డు, సంక్షేమ పథకాల సాధనకు పోరాటం

పెయింటర్స్ యూనియన్ మహాసభలో డి గౌస్ దేశాయ్

ప్రజాశక్తి -కర్నూలు కార్పొరేషన్



పెయింటర్స్ మహాసభలో మాట్లాడుతున్న నాయకులు

భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును రక్షించుకుందామని, సంక్షేమ పథకాల సాధనకు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.గౌస్‌దేశాయి కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం సుందరయ్య భవన్‌లో కర్నూలు పెయింటర్స్ యూనియన్ రెండవ మహాసభ ఎస్. జాఫర్ హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.గౌస్‌దేశాయ్, పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఇ. పుల్లారెడ్డి, సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కె. సుధాకరప్ప హాజరయ్యారు. ముందుగా గత మూడు సంవత్సరాలలో చేసిన కార్యక్రమాల నివేదికను యూనియన్ కార్యదర్శి షేక్.మాబాషా ప్రవేశపెట్టారు. డి.గౌస్ దేశాయ్, ఇ.పుల్లారెడ్డి మాట్లాడుతూ గత మూడేళ్లలో పెయింటర్ యూనియన్‌గా అనేక పోరాటాలు చేశామని గుర్తు చేశారు. కరోనా కాలంలో కార్మికులు పనులు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో నిత్యవసర సరుకులను కార్మికులకు పంపిణీ చేశారని తెలిపారు. ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఆదుకోవడానికి ఇంటి యజమానులతో సంప్రదించి వారికి ఆర్థిక సహాయం అందించారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇసుక పాలసీ పేరుతో ఆరు నెలల కాలం పనులు లేకుండా చేశారని, కరోనాకాలంలో కార్మికులకు సహాయం చేస్తానని అర్జీలు పెట్టుకోమని చెప్పి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదన్నారు. సంక్షేమ బోర్డులో ఉన్న సంక్షేమ నిధులను దాదాపు రూ.80 కోట్లను ప్రభుత్వం అక్రమంగా పిడి అకౌంట్లోకి తరలించి కార్మికులను మోసం చేసిందని తెలిపారు. సిమెంట్, స్టీల్, ధరలు పెరిగాయన్నారు. నవరత్నాలు ఇస్తున్నామని పేరుతో కార్మికుల రావలసిన సంక్షేమ పథకాలను ఆపివేసిందని తెలిపారు. సంక్షేమ పథకాలను కార్మికులకు రాకుండా చేశారని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం చేశారని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న డబ్బులు తిరిగి బోర్డులో జమ చేయాలని, కార్మికులకు పెండింగులో ఉన్న సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించి అమలు చేయాలని కోరారు. లేదంటే రాబోయే కాలంలో కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక : అధ్యక్షులుగా ఎం.ఏసు, ఉపాధ్యక్షులుగా టి.చిట్టిబాబు, వి.రాజు, ఇ.శేషన్న, ప్రధాన కార్యదర్శిగా ఎంఇ.నరేంద్ర, సహాయ కార్యదర్శులుగా కె.మద్దిలేటి, ఎస్. నాగరాజు, బి.రాజు, కోశాధికారిగా ఎం. హనుమంతు, కమిటీ సభ్యులుగా ఆర్.జీవరత్నం, ఎం. ప్రభుదాస్, కె.డేవిడ్ రాజ్, కె.శ్రీరాములు, ఎం. చంద్రశేఖర్, ఎ. పురుషోత్తం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి : టిజి భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రక్తదానం చేయడంవల్ల ఎంతోమంది ప్రాణాలు కాపాడినవారమవుతామని ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్త దానం చేయవచ్చని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టిజి.భరత్ అన్నారు. కర్నూలు మౌర్య ఇన్‌లోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని టిజి భరత్ ప్రారంభించారు. రక్తదానం చేస్తున్న ఉద్యోగులతో మాట్లాడి అభినందించారు. టిజి.భరత్ మాట్లాడుతూ అత్యవసరంగా బ్లడ్ కావాలంటూ సోషల్ మీడియాలో ప్రతి రోజూ ఎంతో మంది పోస్టులు పెడుతున్నారన్నారు. ఇలాంటి రక్తదాన శిబిరాల్లో రక్తదానం చేయడం వల్ల ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ఒక్కరికీ సరైన సమయంలో రక్తం అందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు.బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న టిజి.భరత్



గౌరు దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

ఘనంగా గౌరు దంపతుల వివాహ వార్షికోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

టిడిపి సీనియర్ నాయకులు నందికొట్కూరు ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి ,పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి దంపతుల వివాహ వార్షికత్సవ వేడుకలు వారి స్వగహంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలు ఉలిందకొండ టిడిపి నాయకులు ఇ వి రమణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు పూలమాలతో సత్కరించి భారీ కేకు కట్ చేసి గౌరు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదేశ్, మహేష్ గౌడ్, ధనుంజయ, బొల్లవరం కోళ్ల రాజేంద్రప్రసాద్ గౌడ్, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిక : గడివేముల వైసిపికి చెందిన 10 కుటుంబాలు గడిగ రేవుల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కంది శ్రీనివాసులు ఆధ్వర్యంలో గౌరు దంపతుల సమక్షంలో టిడిపిలో చేరాయి. వెంకటరమణ, నారాయణ, జంబులయ్య, చాకలిరాముడు, ఈశ్వరయ్య, మోత్కూరు నాగశేషులు, బొజ్జ వెంకటయ్య తదితర కుటుంబాలు వైసిపి పార్టీని వీడి టిడిపిలో చేరారు.



సి బెళగల్ మండల సర్వసభ్య సమావేశంలో ప్రశ్నిస్తున్న సభ్యులు

రసాబాసగా సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-సి బెళగల్

సి.బెళగల్ మండలంలోని అభివృద్ధి, సమస్యలపై ఎంపిపి బొంతల మునెప్ప అధ్యక్షతన శుక్రవారం మండల స్థాయి సర్వసభ్య సమావేశం రసాబాసగా సాగింది. ఇక్కడే సి.బెళగల్ పంచాయతీకి కార్యదర్శి నాగరాజు సరైనోడు కాదని, బదిలీపై వెళ్లి పోవాలంటూ సర్పంచు పాండురంగన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లు బాగా లేవని ఎన్నాళ్లిలా ప్రయాణ అవస్థలు పడాలని, గ్రామాల్లో డ్రైనేజి, తాగునీరు, సక్రమంగా అందించడం లేదని పలువురు ప్రశ్నించారు. ఏటిగడ్డకు ఇసుక, కొండ భూముల్లో మట్టి అక్రమంగా పోతున్నా కనీస చర్యలేవి అని ఉపాధ్యక్షులు ప్రశ్నించారు. అభివృద్ధి పట్ల, ప్రజా సంక్షేమం పట్ల విధుల పట్ల అధికారులు అశ్రద్ధ చూపుతున్నా కారణంగా సమావేశం రసాభసాగా సాగింది. సర్పంచులకు బదులు కొడుకులు హాజరు కావడం, సమావేశానికి సర్పంచులు ముడుమాల బతుకమ్మ, పోలకల్ మాదక్కకు బదులు కుమారులు హాజరు కావడంపై విమర్శకు దారి తీసింది. ఇలాంటివి పునరావతం కాకుండా దృష్టి పెడతామని ఎంపిడిఒ శ్రీనివాసులు మీడియాతో తెలిపారు.



క్రీడాకారులను చేర్పించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ ఆదిమూలపు సతీష్

మైపర్‌లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం

ప్రజాశక్తి-కలెక్టరేట్

కర్నూల్ నగరంలోని ఏ క్యాంపు మైపర్ ఫార్మసీ కళాశాలలో వైసిపి రాష్ట్ర వైద్య విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల చేత ఆడుదాం ఆంధ్ర రిజిస్ట్రేషన్ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి యువతకు స్పోర్ట్స్ ఎంతో అవసరమని ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. సురేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రచారం ఫుల్.. అభివృద్ధి నిల్

- టిడిపి మాజీ ఇన్‌ఛార్జి గుడిసె ఆది కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

వైసిపి ప్రభుత్వంలో ప్రచారం తప్ప.. అభివృద్ధి శూన్యమని టిడిపి మాజీ ఇన్‌ఛార్జి గుడిసె ఆది కృష్ణమ్మ విమర్శించారు. శుక్రవారం 'బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ'లో తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వంద శాతం ఉన్న బండిమెట్టకు చెందిన వికలాంగుడు వన్నెల వీరప్ప పింఛను తీసేశారని తమ దృష్టికి తెచ్చారన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం దివంగత ఎన్.టి.రామారావు పింఛను పథకం ప్రారంభించారని గుర్తు చేశారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ప్రచారం కోసం గొప్పలు చెప్పుకోవడమే తప్ప ఆచరణలో అమలు చేయడం లేదని విమర్శించారు. మాజీ ఎంపిపి మురళి, వడ్డెమాన్ గోపాల్, రాఘవరెడ్డి, భరత్ కుమార్ పాల్గొన్నారు.


మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న గుడిసె ఆది కృష్ణమ్మ

జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైసిపి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 17వ వార్డు సచివాలయంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, వాటి ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. ప్రజా సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో వార్డు సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల ద్వారా అర్హుల ఇంటికే వెళ్లి సంక్షేమ పథకాలను అందించినట్లు తెలిపారు. ఎక్కడా దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు సంక్షేమ పథకాలకు సంబంధించిన ఆర్థిక సహాయం జమ చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు.


ప్రజలకు వివరిస్తున్న జగన్మోహన్ రెడ్డి

కురువలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలి

- బీసీ విద్యార్థి, యువజన సంఘం జాతీయ కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - ఆదోని

వచ్చే ఎన్నికల్లో టిడిపి కర్నూలు పార్లమెంట్ స్థానం కోసం కురువలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని బీసీ విద్యార్థి, యువజన సంఘం జాతీయ కార్యదర్శి రామకృష్ణ కోరారు. శుక్రవారం ఆదోని మార్కెట్ యార్డులో జిల్లా బీసీ, కురువ సంఘం నాయకులు బత్తిని లక్ష్మీ నారాయణను సీనియర్ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కర్నూలు జిల్లాలో కురువలకు సరైన రాజకీయ ప్రాధాన్యత కల్పించలేదన్నారు. కర్నూలు పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజక వర్గాల్లో అత్యధిక జనాభా కలిగిన కురువలు ఏకపక్షంగా టిడిపి గెలుపు కోసం కృషి చేస్తారని తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ దృష్టిలో పెట్టుకొని కర్నూలు పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, జిల్లా అధ్యక్షులు, కర్నూలు పార్లమెంటు స్థానం కురువలకు కేటాయించాలని కోరారు. కర్నూలు శ్రీనివాసులు, టిడిపి కురువ సాధికార కమిటీ జిల్లా కన్వీనర్ వెంకటరాముడు, ఎమ్.డి.హళ్లి సర్పంచి సుధాకర్, కురువ సంఘం సీనియర్ నాయకులు బీరప్ప, పెద్దిగంట్ల జయరాముడు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.మోహన్, మంత్రాలయం నియోజకవర్గ నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.


బత్తిని లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న నాయకులు

రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

- యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రసాద్, గురుస్వామి

ప్రజాశక్తి - మంత్రాలయం

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిర్వహించే యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.ప్రసాద్, జి.గురుస్వామి కోరారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈనెల 9, 10న ఏలూరులోని చలసాని గార్డెన్స్‌లో యుటిఎఫ్ 49వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరగనున్నాయని తెలిపారు. సిపిఎస్‌ను రద్దు చేసి, ఒపిఎస్‌ను అమలు చేయాలని, పిండింగ్‌లో ఉన్న డిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను సమావేశంలో చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించనున్నట్లు తెలిపారు. యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు భాస్కర్ బాబు, సహాధ్యక్షులు విజయ్ కుమార్, వరలక్ష్మి, జిల్లా కౌన్సిలర్లు వెంకటేష్, అరవింద, మహిళా విభాగం కన్వీనర్ కె.శైలజా రాణి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

- ఆదోనిలో పోరుబాట యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి - ఆదోని

వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కులు, చట్టాలు, రాయితీ, రిజర్వేషన్ల సాధన కోసం తలపెట్టిన 100 కిలోమీటర్ల పాదయాత్రను శుక్రవారం ఆదోనిలోని మున్సిపల్ హైస్కూల్ మైదానంలో టిడిపి కర్నూలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, బుద్దా రెడ్డి, మల్లెల గ్రూప్స్ అధినేత డాక్టర్ ఆల్‌ఫ్రెడ్ రాజు, జై భీమ్ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వికలాంగుల న్యాయమైన డిమాండ్లు రూ.6 వేల పింఛను, ఇళ్ల స్థలాలు, ఉద్యోగాలు, సబ్సిడీ లోన్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నెరవేర్చాలని కోరారు. యాత్రకు వివిధ ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు సంఘీభావం తెలపాలని కోరారు. జై భీమ్ ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్తు సుమాల, గర్జీ హనుమన్న, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా సంఘ నాయకులు భారతమ్మ, న్యూ లైఫ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సామేలు, డివైఎఫ్ఐ నాయకులు అజిత్, మల్లెల గ్రూప్ సభ్యులు సతీష్, రంజిత్, సామేల్, సాల్మన్, సురేష్ పాల్గొన్నారు.


యాత్రను ప్రారంభిస్తున్న ఆల్‌ఫ్రెడ్ రాజు

హత్య కేసు నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - కోసిగి

హత్య కేసు నిందితుని అరెస్టు చేసినట్లు సిఐ ఎరిషా వలీ తెలిపారు. శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోసిగిలోని గాంధీ నగర్ కాలనీలో నివాసముంటున్న జిల్లేడాకుల నాగరాజు అలియాస్ ఎల్లిపాయల నాగరాజును 30న గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారని తెలిపారు. మృతుని భార్య చిట్టెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు. సిఐ ఎరిషా వలీ, ఎస్ఐ సతీష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా కౌతాళం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డితో కలిసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. నిందితుడు గాంధీనగర్‌కు చెందిన బిపి.నాగిరెడ్డి అలియాస్ చేపల రాజు అనే యువకుని అదుపులో తీసుకుని విచారించినట్లు చెప్పారు. తన కుటుంబ సభ్యులను చులకన చేసి మాట్లాడడం, అసభ్యకరంగా ప్రవర్తించడం, వెకిలి చేష్టలకు పాల్పడడం వంటివి మృతుడు నాగరాజు చేసేవాడని రాజు తెలిపినట్లు పేర్కొన్నారు. గతంలో మృతునికి, నిందితునికి గొడవ కూడా జరిగిందని తెలిపారు. ఈ విషయంపై పలుమార్లు హెచ్చరించినా అలాగే చేయడంతో హత్య చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని చెప్పారు. ఈనెల 30న తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లిన సమయంలో వేట కొడవలితో నరికి చంపినట్లు తెలిపారు. తర్వాత బైక్‌పై ఎల్‌ఎల్‌సి కాలువ మీదుగా డి.బెళగల్ గ్రామ సమీపంలో ఉన్న చెరువు వద్ద బట్టలు, బూట్లను, చిన్న చిన్న వస్తువులన కాల్చేసినట్లు చెప్పారు. ఫోన్ కాల్ డంప్ చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి ఆధారాలూ లేని ఈ కేసులో పూర్తిస్థాయిలో విచారణ, దర్యాప్తు చేసి నిందితుని అదుపులోకి తీసుకుని విచారించడంతో నేరం ఒప్పుకున్నాడని చెప్పారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐలను, పోలీసు సిబ్బందిని అభినందించారు. కేసు నమోదు చేసి, అనంతరం రిమాండ్‌కు తరలించామన్నారు. ఎఎస్ఐ నాగరాజు పాల్గొన్నారు.


నిందితుని చూపుతున్న పోలీసులు

ఉపాధి ఎఫ్‌ఎలకు వేతనాలు పెంచాలి

- తహశీల్దార్‌కు ఎఫ్‌ఎల వినతి

ప్రజాశక్తి-ఆలూరు

ఉపాధి హామీ చట్టంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని జిల్లా బాడీ ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ మండల నాయకులు పెద్దయ్య, ఉరుకుంద, రాజేష్, దేవప్ప డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ రామాంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వేతనాలు పెంచుతూ మ్యాన్ డేస్ టార్గెట్‌ను రద్దుచేయాలని, సీనియర్ మేటీలు, ఫీల్డ్ అసిస్టెంట్ల తారతమ్యం లేకుండా అందరినీ ఫీల్డ్ అసిస్టెంట్‌గానే కొనసాగించాలని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణిస్తే ఎక్స్‌గ్రేషియా రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి చట్టంలో కీలకంగా విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ గుర్తింపు అనుభవం, అర్హత కలిగిన వారిని ప్రమోషన్లు కల్పించాలని కోరారు. ఫీల్డ్ అసిస్టెంట్లు రాజు, వెంకన్న, రామకృష్ణ, మోదీసాబ్, చమంతి, బలరాం పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ నిర్వీర్యం : టిడిపి

ప్రజాశక్తి - హొళగుంద

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థ నిర్వీర్యం చేసిందని టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య విమర్శించారు. శుక్రవారం టిడిపి మాజీ ఇన్‌ఛార్జి కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు టిఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో 'ఓ విద్యార్థి మేలుకో.. భవిష్యత్తు కాపాడుకో' నిర్వహించారు. టిఎన్‌ఎస్‌ఎఫ్ మండల అధ్యక్షులు నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, టిడిపి నాయకులు శేషగిరి ఆధర, టిఎన్‌ఎస్‌ఎఫ్ తాలూకా అధ్యక్షులు తలారి సిద్దప్ప, టిడిపి యువ నాయకులు దిడ్డి తిక్కస్వామి, మోయిన్, టిఎన్‌ఎస్‌ఎఫ్ మండల కార్యదర్శులు మల్లికార్జున, సురేష్ శెట్టి మాట్లాడారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పాఠశాలలను ప్రయోగశాలలుగా మార్చి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని విమర్శించారు. విద్యా వ్యవస్థ అస్తవ్యస్తమైందని, ఉద్యోగాలు లేకపోవడంతో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో విద్యార్థులందరూ కలిసి ఓటు హక్కుతో మంచి నాయకుని ఎన్నుకోవాలని కోరారు. టిఎన్‌ఎస్‌ఎఫ్ మండల నాయకులు కార్తీక్, భాస్కర్, మంజునాథ్, రాఘవ, సిద్ధు, వెంకటేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ తిప్పయ్య

సమస్యల పరిష్కారానికి పోరాటం : ఎస్‌టియు

ప్రజాశక్తి - ఆస్పరి

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడతామని ఎస్‌టియు జిల్లా కార్యదర్శి నాగేంద్రప్ప, జిల్లా కౌన్సిలర్లు శ్రీనివాసులు, పెద్దయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌టియు జిల్లా కార్యదర్శి నాగేంద్రప్ప ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎస్‌టియు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్‌టియు మండల అధ్యక్షులుగా రామాంజినేయులు, కార్యదర్శిగా మురళీకృష్ణ, ఆర్థిక కార్యదర్శిగా నాగరాజును ఎన్నుకున్నారు.

క్రీడల్లో కల్లుకుంట విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మంత్రాలయం

పెద్దకడబూరు మండలం కల్లుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి జూడో క్రీడలకు ఎంపికయ్యారు. శుక్రవారం ప్రధానోపాధ్యాయులు హుస్సేనప్ప, పిఇటి దుబ్బన్న మాట్లాడారు. తిరుపతిలోని ఆర్ట్స్ కళాశాల శ్రీశ్రీనివాస కాంప్లెక్స్‌లో ప్రారంభమైన జూడో పోటీల్లో పాల్గొనేందుకు విద్యార్థులు వెళ్లినట్లు తెలిపారు.



వికలాంగుల్లో మనోధైర్యం నింపాలి

- డిప్యూటీ డిఇఒ వెంకటరమణారెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

వికలాంగులను నిరాశపరచకుండా మనోధైర్యం నింపాలని డిప్యూటీ డిఇఒ జి.వెంకట రమణా రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆదోనిలోని తిరుమల నగర్‌లోని భవిత కేంద్రంలో ఎంఇఒ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వికలాంగులు విద్య, సామాజిక రంగాల్లో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు నిర్మలమ్మ, ఐఇడిఎస్-ఎస్ భారతి, ఐఇఆర్‌టి శాంత కుమార్, మోనిక పాల్గొన్నారు.

విఆర్‌ఎల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎపి విఆర్‌ఎ జెఎసి జిల్లా అధ్యక్షులుగా బంటనహాళ్ సురేష్

ప్రజాశక్తి - చిప్పగిరి

విఆర్‌ఎల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎపి విఆర్‌ఎ జెఎసి జిల్లా అధ్యక్షులు సురేష్ తెలిపారు. ఎపి విఆర్‌ఎ జెఎసి జిల్లా అధ్యక్షులుగా చిప్పగిరి మండలం బంటనహాళ్ గ్రామానికి చెందిన తలారి సురేష్‌ను ఎన్నుకున్నారు. శుక్రవారం సీనియర్ అసిస్టెంట్ మధుస్వామి, జూనియర్ అసిస్టెంట్ నాగరాజు, మండల విఆర్‌ఒలు, విఆర్‌ఎల సమక్షంలో సురేష్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా తలారి సురేష్ మాట్లాడారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన ఎపి విఆర్‌ఎ అసోసియేషన్ ఛైర్మన్ దివాకర్‌కు, ప్రధాన కార్యదర్శి సత్తిబాబుకు, ఎపి జెఎఎఫ్ ఫెడరేషన్ ఛైర్మన్ వెంకట్రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. విఆర్‌ఎలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. విఆర్‌ఎల మండల అధ్యక్షులు చంద్రయ్య, ఉపాధ్యక్షులు భీమ లింగ, రఘు, రవి, అశోక్, నగేష్, గోవిందు, రామాంజనేయులు పాల్గొన్నారు.


తహశీల్దార్‌ను సన్మానిస్తున్న విఆర్‌ఎల సంఘం నాయకులు

వికలాంగుల పట్ల సమభావంతో మెలగాలి

- ఎంఇఒలు సుదర్శన్‌రెడ్డి, రఘునాథ్

ప్రజాశక్తి - నందవరం

ప్రతి ఒక్కరూ వికలాంగుల పట్ల సమభావంతో మెలగాలని, వారిని హేళన చేయడం, చిన్నచూపు చూడరాదని ఎంఇఒలు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ తెలిపారు. శుక్రవారం ఎంఇఒ కార్యాలయం (ఎంఆర్‌సి)లో ఎంఇఒ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమాజంలో వికలాంగులను సమానంగా చూడాలని, హేళన చేయడం, చిన్నచూపు చూడడం చేయరాదని తెలిపారు. అందరూ సమానమని భావించాలన్నారు. వినికిడి, కంటి చూపు వంటి లోపం కలిగిన ఆరుగురు విద్యార్థులకు ట్యాబ్‌లు, వికలాంగుల దినోత్సవం సందర్భంగా వికలాంగులకు నిర్వహించిన క్రీడల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నాన్ భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, ప్రశాంత్ పాల్గొన్నారు.

రాఘవేంద్రుని సన్నిధిలో జిల్లా జడ్జి

మంత్రాలయం : ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని జిల్లా జడ్జి ఎన్.శ్రీనివాస రావు శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయం చేరుకున్న ఆయనకు శ్రీమఠం ఆధ్యాత్మిక అభివృద్ధి అధికారి బిందు మాధవాచార్ స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. ఎస్ఐ వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

'ఆయాపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

ఆదోని : మండలంలోని జాలమంచి గ్రామంలో అంగన్వాడీ ఆయా ప్రమీలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు. శుక్రవారం సబ్ కలెక్టర్, ఐసిడిఎస్ కార్యాలయాల్లో వినతిపత్రం ఇచ్చారు. బాధితురాలి భర్త మల్కన్న మాట్లాడారు. గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం ఇస్తున్న పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయకుండా అంగన్వాడీ టీచర్ హైమావతి అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రశ్నించినందుకే కులం పేరుతో దూషించి ఆమె కుమార్తె శిరీషతో కలిసి ప్రమీలపై దాడి చేశారన్నారు. గాయాలైన ప్రమీల ఆదోని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు.

శ్రీమఠం ప్రధాన అర్చకులు పవమానాచార్యులు మృతి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్ర స్వామి మఠం ప్రధాన అర్చకులు పవమానాచార్యులు (68) మృతి చెందారు. శుక్రవారం బెంగళూరులో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. అర్చక గురురాజా చార్యుల కుమారుడైన పవమానాచార్యులు బాత్‌రూమ్‌లో కాలుజారి కింద పడిపోవడంతో చికిత్స కోసం కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరుకు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన కోలుకోలేక మృతి చెందినట్లు పేర్కొన్నారు. శ్రీమఠం ప్రధాన అర్చకుల కుటుంబాల్లో విషాదం నెలకొంది. ఆయన మృతి పట్ల పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థులు, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు వై.సీతారామిరెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, వైసిపి రాష్ట్ర యువ నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామచంద్రాచార్, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, మాజీ ఉప సర్పంచి గోర్కల్ కృష్ణస్వామి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి సంతాపం తెలిపి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.


పవమానాచార్యులు (ఫైల్)

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : KURNOOL
DISPUTE NO.ARC/KNL/04/2023

Between:
M/s Margadarsi Chit Fund
Pvt.Ltd Kurnool. ...Disputant
And
D.Hussain Basha & Others. ...Opponets
To
NOTICE TO OPPONENTS 1 TO5

1) D.Hussain Basha, S/o D.Hussain, a/a 43 years, Plot No.38, S.V.Subba Reddy Nagar, Kallur, Kurnool.
2) Y.Rajesh Kumar, S/o Y.Sugappa, a/a 37 years, H.No.45/24/D2, Ashok Nagar, Kurnool.
3) K.Ramesh Kumar Babu, S/o K.Kalandar, a/a 49 years, W/as: Police constable, P.C.No.1503, Chapadu Police Station, Chapadu.
4) O.Dastagiri S/o O.Dastagiri, a/a 46 years, D.No.23/2, Nagalakatta Street, Jammalamadugu, YSR Kadapa Dist.
5) N.Krishna Murthy, S/o N.Nallanna, a/a 51 yaears, H.No.49/50A-331, Sreeram Nagar, Kurnool.

పై దావా నందు Disputant కంపెనీ వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.1,09,135/- అసలు మరియు ఖర్చులు, వడ్డి రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన Dispute 1 to 5 వరకు Opponets అయిన మీరు తేది. 13/12/2023 ఉదయం 10-30 గళటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానిం చబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 13/12/2023
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, KURNOOL.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : KURNOOL
DISPUTE NO.ARC/KNL/07/2023

Between:
M/s Margadarsi Chit Fund
Pvt.Ltd Kurnool. ...Disputant
And
D.Hussain Basha & Others. ...Opponets
To
NOTICE TO OPPONENTS 1 TO 4

1) D.Hussain Basha, S/o D.Hussain, a/a 43 years, Plot No.38, S.V.Subba Reddy Nagar, Kallur, Kurnool.
2) Y.Rajesh Kumar, S/o Y.Sugappa, a/a 37 years, H.No.45/24/D2, Ashok Nagar, Kurnool.
3) R.Gangadhar, S/o R.Ramaiah, a/a 49 Years, H.No.44-19-D1, Prakash Nagar, Kurnool.
4) N.Krishna Murthy, S/o N.Nallanna, a/a 51 yaears, H.No.49/50A-331, Sreeram Nagar, Kurnool.

పై దావా నందు Disputant కంపెనీ వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.57,209/- అసలు మరియు ఖర్చులు, వడ్డి రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన Dispute 1 to 4 వరకు Opponets అయిన మీరు తేది. 13/12/2023 ఉదయం 10-30 గళటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానిం చబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 13/12/2023
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, KURNOOL.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : KURNOOL
DISPUTE NO.ARC/KNL/05/2023

Between:
M/s Margadarsi Chit Fund
Pvt.Ltd Kurnool. ...Disputant
And
K.Arun Kumar & Others. ...Opponets
To
NOTICE TO OPPONENTS 1 TO 6

1) K.Arun Kumar, S/o K.Thimmaraju, a/a 50 years, H.No.28/1052/118, Devanagar, Nandyal
2) L.Satyababu S/o L.Chennappa, a/a 52 years, H.No.2-10, Kaminenipalle (V), Sirivella (M), Nandyla Dist.
3) U.Muniswara Goud, S/o U.Rangaiah a/a 41 yeras, Flot No.144591-B4, Bommla Satram, Nandyal.
4) G.Venkateswara Rao, S/o G.Chennaiah, a/a 54 yers Flot No.62, 1st Floor, Orngal, Heights Apartment, Hanif Nagar, Nandyal.
5) J.Shanthi Nirmala Kumari, W/o T.P.Bhakthavatsalam, a/a 57 years, H.No.28-1060-B-2-A-1, Saibaba Nagar, Nandyal.
6) K.Veerabramham, S/o K.Ramaiah Achari (Late), H.No.25/259-E, Sanjeeva Nagar, Nandyal.

పై దావా నందు Disputant కంపెనీ వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.5,03,180/- అసలు మరియు ఖర్చులు, వడ్డి రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన Dispute 1 to 6 వరకు Opponets అయిన మీరు తేది. 13/12/2023 ఉదయం 10-30 గళటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 13/12/2023
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, KURNOOL.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : KURNOOL
DISPUTE NO.ARC/KNL/06/2023

Between:
M/s Margadarsi Chit Fund
Pvt.Ltd Kurnool. ...Disputant
And
B.Jyothi Lakshmi & Others. ...Opponets
To
NOTICE TO OPPONENTS 1 TO 5

1) B.Jyothi Lakshmi W/o B.Balarju Naik, a/a 49 yers, H.No.87-1400-13-2, Dhanalakshmi Nagar, Nr.Nandyal Check Post, Kurnool.
2) B.Balaraju Naik, S/o B.Chinnaswamy Naik, a/a 52 years, H.No. c/c-15, C.Camp, Kurnool.
3) K.Kannaiah, S/o R.Krishna a/a 52 years, H.No.B/B-252, B.Camp, Kurnool.
4) D.Bala Naik S/o D.Rupla Naik, a/a 52 years, H.No.60, M.I.G-II, joharapuram, H.B.Colony, Opp: Vartha office, Nandikotkur Raod, Kurnool.
5) M.Govinda Swamy Naik, S/o M.Ramadasu Naik, a/a 44 years, H.No.2-348, Ahobilam Thanda, Ahobilam.

పై దావా నందు Disputant కంపెనీ వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.3,03,340/- అసలు మరియు ఖర్చులు, వడ్డి రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన Dispute 1 to 5 వరకు Opponets అయిన మీరు తేది. 13/12/2023 ఉదయం 10-30 గళటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 13/12/2023
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, KURNOOL.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : KURNOOL
DISPUTE NO.ARC/KNL/13/2023

Between:
M/s Margadarsi Chit Fund
Pvt.Ltd Kurnool. ...Disputant
And
Sri Sai Venkateswara Seeds Rep by
G. Venkata Reddy & Others ...Opponets
To
NOTICE TO OPPONENTS 1 TO 7

1) M/s. Sri Sai Venkateswara Seeds Rep. by G. Venkata Reddy, S/o. G. Ramakrishna Reddy, D.No. 30/501, Vivekananda Street, Boggu Line, Nandyal Dist.
2) I. Indrasena Reddy, S/o. I. Chinnapu Reddy, a/a 35 years, H.No. 2-82, Kapu Bazar, Sangapatnam (V), Owk(M), Nandyal DIst. Transport Business & Other income Sources etc. Sangapatnam (V), Owk (M)
3) P. Jagannatha Reddy, S/o. P. Adinarayana Reddy, a/a 51 years, H.No. 13-1-71/1, P.No. 17/4, Bobbuguda, Mothi Nagar, Extn. Borabanda, Hyderabad. PTNR: M/s. JK Ent.6/3/34/B/103, F.No. 103, Rajeswari Twrs, Dwarka Puri Cly, Pujagutta, Hyderabad.
4) B. Venkata Krisnaiah, S/o. B. Venkata Swamy a/a 56 years, H.No. 1-134, Sai Serimity Rythu Nagaram, Nandyal Dist. Prop. M/s. Babburi Agro Industry D.No. 4/449/B, Ayyaluru Metta, Nandyal Dist.
5) P. Narasimha Rao, S/o. P. Subbaiah, H.No. 29/178-H8-B-A, Vasavi Nagar, S.B.I. Colony, Nandyal Dist.
6) G. Venkata Prasada Reddy, S/o. G. Venkata Reddy, a/a 55 years, H.No. 5-339, Rhyhee Nagaram, Nandyal.
7) I. Venkata Reddy, S/o. I. Papi Reddy, a/a 48 years, Plot No. 14, Secreteriat Colony, Puppalaguda, Manikonda, Ganipet (M), Hyderabad.

పై దావా నందు Disputant కంపెనీ వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.36,06,040/- అసలు మరియు ఖర్చులు, వడ్డి రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన Dispute 1 to 7 వరకు Opponets అయిన మీరు తేది. 13/12/2023 ఉదయం 10-30 గళటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 13/12/2023
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, KURNOOL.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : KURNOOL
DISPUTE NO.ARC/KNL/08/2023

Between:
M/s Margadarsi Chit Fund
Pvt.Ltd Kurnool. ...Disputant
And
M. Areef Basha & Other ...Opponets
To
NOTICE TO OPPONENTS 1 TO 7

1) M. Areef Basha, S/o. M.A. Gafoor, a/a 35 years, H.No. 76-111-46-1C, Near Asha Majid, Nirmal Nagar, Kurnool.
2) S. Rasool Bee, W/o. M.Md. Rafi, a/a 40 years, Plot No. 110, Santosh Nagar, Kurnool.
3) P. Dada Saheb, S/o. P. Nabi Saheb, a/a 47 years, H.No. 43-253, Road No. 10, N.R. Peta, Kurnool.
4) P. Khaja Banda, S/o. P. Nabi Saheb, a/a 49 years, H.No. 40/134, Eswar Nagar, Near Childrens Park, Kurnool.
5) D. Rasheeda Bee, W/o. D. Abdul Shukur, a/a 50 years, H.No. 2-23-7-2, Shajahan Nagar, Stantanpuram, Kurnool.
6) M. Mohammad Rafi, S/o. M. Ameer Basha a/a 42 years, Plot No. 110, Santosh Nagar, Kurnool.
7) Masoom Bee, W/o. M. Areef Basha, a/a. 33 years, H.No. 76-111-46-1C, Nirmal Nagar, Kurnool.

పై దావా నందు Disputant కంపెనీ వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.20,880/- అసలు మరియు ఖర్చులు, వడ్డి రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన Dispute 1 to 7 వరకు Opponets అయిన మీరు తేది. 13/12/2023 ఉదయం 10-30 గళటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 13/12/2023
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, KURNOOL.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : KURNOOL
DISPUTE NO.ARC/KNL/12/2023

Between:
M/s Margadarsi Chit Fund
Pvt.Ltd Kurnool. ...Disputant
And
M. Ramalingappa & Other ...Opponets
To
NOTICE TO OPPONENTS 1 TO 6

1) M. Ramalingappa, S/o. M. Roganna, a/a 57 years, H.No. 1-351-2, Raghavendra Colony, Yemmiganur.
2) K. Yellamma, W/o. K.C. Lingappa, a/a 35 years, H.No. 5/1611-1, Lakshmipeta, Yemmiganur.
3) D. Uma Maheswara Rao, S/o. D. Gangadhar Rao a/a 51 years, H.No. 1/2408-1, New Indhira Nagar, Colony, Yemmiganur.
4) D. Gopinath, S/o. D. Jadhardhan Das, a/a 45 years, H.No. 18-565, Ganjella Road, Yemmiganur.
5) K. Hussain Vali, S/o. K. Iduru Saheb, a/a 60 years, Plot No. 9, Apoorva Sarovar, Behind Pullaiah College, NDK Road, Kurnool.
6) D. Chand Basha, S/o. D. Moulali, a/a 44 years, H.No. 1/1610, Gandhi Nagar, Yemmiganur.

పై దావా నందు Disputant కంపెనీ వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.1,13,585/- అసలు మరియు ఖర్చులు, వడ్డి రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన Dispute 1 to 6 వరకు Opponets అయిన మీరు తేది. 13/12/2023 ఉదయం 10-30 గళటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 13/12/2023
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, KURNOOL.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : KURNOOL
DISPUTE NO.ARC/KNL/10/2023

Between:
M/s Margadarsi Chit Fund
Pvt.Ltd Kurnool. ...Disputant
And
A. Sai Charan & Others ...Opponets
To
NOTICE TO OPPONENTS 1 TO 6

1) A. Sai Charan, S/o. A.R.K.S. Murthy, a/a 28 years, H.No. 9-104, Bramin Street, Panyam (P), Nandyal (Dist.)
2) T. Ramajaneya Sarma, S/o. T. Deekshitulu, a/a 50 years, H.No. 9-94/4, Brahmin Street, Panyam (P), Nandyal Dist.
3) N. Ravi Kumar, S/o. N. Pullaiah, a/a 39 years, H.No. 28-404, Noonepalli, Nandyal Dist.
4) G. Tarun, S/o. G. Seshudu, a/a 28 Years, Flat No. 4, S.S. Residency Apartment, S.B.I. Colony, Nandyal.
5) N. Vijaya Sri, W/o. A.R.K.S. Murthy, a/a 61 years, H.No. 9-104, Brahmin Street, Panyam (P) Nandyal Dist.
6) N. Uma Maheswara Rao, S/o. N.M. Rao, a/a 59 years, H.No. 9-95, Brahmin Street, Panym (P), Nandyal Dist.

పై దావా నందు Disputant కంపెనీ వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.3,47,620/- అసలు మరియు ఖర్చులు, వడ్డి రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన Dispute 1 to 6 వరకు Opponets అయిన మీరు తేది. 23/12/2023 ఉదయం 10-30 గళటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 13/12/2023
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, KURNOOL.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : KURNOOL
DISPUTE NO.ARC/KNL/09/2023

Between:
M/s Margadarsi Chit Fund
Pvt.Ltd Kurnool. ...Disputant
And
B. Balaraju Naik & Others ...Opponets
To
NOTICE TO OPPONENTS 1 TO 6

1) B. Balaraju Naik, S/o. B. Chinna Swamy Naik, a/a 52 years, H.No. c/c-15, C.Camp., Kurnool.
2) K. Pothuraju, S/o. K. Chinnaiah, a/a 54 years, H.No. 39/84-59, Bapuji Nagar, Kurnool.
3) V. Sivudu, S/o. V. Savaranna, a/a 53 years, H.No. 46/1-M-18, Maruthi Homes Joharapuram Road, A.Camp., Kurnool.
4) G. Narasimhulu, S/o. G. Mallaiah, a/a 45 years, H.No. 45-376-1A, Labour Colony, Ashok Nagar, Kurnool.
5) B. Ramalal Naik, S/o. B. Balaraju Naik, a/a 29 years, H.No. c/c-15, C.Camp., Kurnool.
6) N. Venkata Ramanaiah, S/o. N. Venkateswarlu, a/a 43 years, H.No. 2-32, Main Road, Nr. Govt. Hospital, Ahobilam (V), Allagadda (M), Nandyal Dist.

పై దావా నందు Disputant కంపెనీ వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.2,03,850/- అసలు మరియు ఖర్చులు, వడ్డి రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన Dispute 1 to 6 వరకు Opponets అయిన మీరు తేది. 13/12/2023 ఉదయం 10-30 గళటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 13/12/2023
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, KURNOOL.


BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR : KURNOOL
DISPUTE NO.ARC/KNL/11/2023

Between:
M/s Margadarsi Chit Fund
Pvt.Ltd Kurnool. ...Disputant
And
S.Buddanna & Others. ...Opponets
To
NOTICE TO OPPONENTS 1 TO 4

1) S.Buddanna, S/o S.Rangaiah a/a 33 years, H.No.74-74-A2, Hemalatha Nagar, Kallur, Kurnool.
2) R.sudarsanam S/o R.Sunkanna, a/a 37 yars, H.No.51-5-246B, Seetharam Nagar, Kurnool.
3) E.Beesanna Goud, S/o E.Venkateswarlu, a/a 30 years, H.No.77-124-17-29-1, 2nd Floor Chennamma Cirkcle, Kallur, Kurnool.
4) B.Bheema Rayudu, S/o B.Naganna (late) a/a 32 years, H.No.77-188-A1, Upstairs, Sarma Nagar, Kallur, Kurnool.

పై దావా నందు Disputant కంపెనీ వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.2,14,410/- అసలు మరియు ఖర్చులు, వడ్డి రాబట్టుకొనుటకు గాను మీపైన దాఖలు చేసిన Dispute 1 to 4 వరకు Opponets అయిన మీరు తేది. 13/12/2023 ఉదయం 10-30 గళటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరు గాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 13/12/2023
BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, KURNOOL.



మిరపకు తెగుళ్లు

- గణనీయంగా తగ్గనున్న దిగుబడి - లక్షలు పెట్టుబడి పెట్టి నష్టపోతున్న రైతన్నలు

ప్రజాశక్తి - బనగానపల్లె

గత సంవత్సరం మిరప ధరలు అధికంగా ఉండడం, దిగుబడి ఆశాజనకంగా రావడంతో రైతులు లక్షల రూపాయలు అప్పుచేసి మిరప పంటను సాగును చేశారు. పచ్చగా పెరుగుతున్న పైరును చూసి కష్టాలు తీరుతాయని, చేసిన అప్పులు తీర్చవచ్చని రైతులు ఆశపడ్డారు. రైతుల ఆశలు అడిఆశలయ్యాయి. వైరస్ తెగుళ్లు, తామర పురుగు, పచ్చ పురుగు తో మిరప పంట తీవ్రంగా దెబ్బతిన్నాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితులు, ఎండ తీవ్రతకు పైరును కాపాడుకోవడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు వైరస్, బింగి తెగుళ్ళు పంటలను నాశనం చేస్తున్నాయి. బనగానపల్లె మండలంలో టంగుటూరు, కైపా, ఇల్లూరు కొత్తపేట, నందవరం, నందివర్గం, తిమ్మాపురం, బీరబోలు, జిల్లెల్ల, రామతీర్థం, పాతపాడు, జోలాపురం తదితర గ్రామాలలో ఎస్ఆర్బిసి కాలువ, బోరు బావుల కింద 4,324 ఎకరాలలో మిరప పంటను రైతులు సాగు చేశారు. గత సంవత్సరం క్వింటా రూ.30 వేల నుండి రూ.35 వేలు ధర పలకడం, ఎకరానికి 30 క్వింటాళ్ల దిగుబడి రావడంతో రైతులు ఈ సంవత్సరం అధిక విస్తీర్ణంలో మిరపను సాగు చేశారు. కౌలు రైతులు ఎకరానికి 50,000 మునుగుత్త చెల్లించి మిరప పంటను సాగు చేశారు. మిరప సాగుతో ఆర్థిక కష్టాలు తీరుతాయని, చేసిన అప్పులు తీర్చవచ్చని రైతులు ఆశతో మిరప పంటను సాగు చేశారు. మొదట్లో పంట వేపుగా రావడంతో రైతులు ఎంతో ఆనందపడ్డారు. అయితే పంటకు వైరస్, బింగి తెగుళ్ళు, తామర పురుగు తెగుళ్లు రావడంతో వేలాది రూపాయల మందులు పిచికారి చేస్తున్నా తెగులు తగ్గకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. లక్షల పెట్టుబడి పెట్టి పంటను సాగు చేస్తే తెగుళ్ల దెబ్బకు రైతులు కుదేలవుతున్నారు. జెమినీ వైరస్, తామర పురుగు, తెల్ల దోమ, బింగి తెగుళ్ళ నివారణ కోసం వారంలో రెండు నుండి మూడు సార్లు పురుగుల మందులను వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు పిచికారి చేస్తున్న తెగులు తగ్గడం లేదు. క్రిమిసంహారక మందులను మోతాదుకు మించి రైతులు పిచికారి చేస్తుండడం, రసాయన ఎరువులను అధికంగా వాడడంతో ఎకరానికి రెండు లక్షల నుండి రెండున్నర లక్షల వరకు పెట్టుబడి వస్తుందని రైతులు తెలుపుతున్నారు. ఇప్పటికే ఎకరానికి లక్షన్నరకు పైగా ఖర్చు చేశామని జోలాపురం గ్రామానికి చెందిన రైతు కష్ణుడు తెలిపారు. జెమిని వైరస్, బింగి తెగుళ్ళతో ఎగరానికి నాలుగైదు క్వింటాలు కూడా దిగుబడి వచ్చే పరిస్థితి లేదని రైతులు తెలిపారు. ప్రస్తుతం క్వింటా రూ.18 వేల నుండి రూ.20వేలు ఉందని పెట్టుబడి కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. కొందరు రైతులు తెగుళ్ల భారి నుండి పంటలను రక్షించుకోలేక మిరప పంటను తొలగిస్తున్నారు. ఎకరానికి లక్షన్నర పెట్టుబడి పెట్టి తెగులను నివారించలేక పంటలను తొలగిస్తున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



బింగి తెగులుతో మిరప పంట

బింగి, వైరస్ నిలువునా ముంచాయి

- శ్రీరాముల కృష్ణుడు, జోలాపురం



బింగి తెగులు, వైరస్ తెగులు మిరప పంటను నిలువునా ముంచాయి. బోరు బావి కింద మూడు ఎకరాలలో మిరప పంటను సాగు చేశాను. ఇప్పటికే ఎకరానికి రూ.1,50,000 పెట్టుబడి పెట్టాను. జెమిని వైరస్, బింగి తెగులతో ఆకులు ముడుచుక పోయి పైరు ఎదుగు బదుగు లేకుండా పోయింది. ఇప్పటికే పది సార్లు వివిధ రకాల పురుగుల మందులు పిచికారి చేశాము. ఏ మాత్రం తెగుళ్ళు తగ్గడం లేదు. మొగ్గ, పూత, కాయ వచ్చేలా లేదు. వచ్చినవి కూడా తెగుళ్ళ దెబ్బకు రాలిపోతున్నాయి. ఎకరానికి మూడు క్వింటాళ్ల కంటే దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. గత సంవత్సరం అధిక ధర ఉండడం దిగుబడులు ఆశాజనకంగా రావడంతో అప్పులు తీర్చవచ్చు అనే ఆశతో మిరప పంటను సాగు చేసి తీవ్రంగా నష్టపోయాము. రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి మిరప పంటకు రూ.50 వేలు పంట నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలి.

నివారణకు తగు చర్యలు తీసుకోవాలి



ఈ సంవత్సరం వర్షాలు లేకపోవడంతో భూమిలో తేమ శాతం తగ్గడం, తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఉష్ణోగ్రతలు పెరిగి వైరస్, ఇతర తెగుళ్ల మిరప పంటకు వ్యాపించాయి. జెమినీ వైరస్, తెల్ల దోమ నివారణకు అడుగు ఎత్తులో ఎకరానికి 30 నుండి 50 వరకు పసుపు రంగు, జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలి. కాంప్లెక్స్ ఎరువులను తగ్గించి వ్యవసాయ అధికారుల సూచన మేరకు యూరియా, పొ టాష్ వాడాలి. బయో మందులు పిచికారి తగ్గించాలి. రసం పీల్చు పురుగు నివారణకు లీటర్ నీటికి 0.2.5 ఎంఎల్ బ్రోఫ్లనిలీడ్ మం దును పిచికారి చేయాలి. బూడిగ తెగులు నివారణకు లీటరు నీటికి 0.5 గ్రాముల ట్రీఫ్ల స్రోబిన్ మందును కలిపి పిచికారి చేయాలి.

- వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి

బోగస్ ఓట్ల తొలగింపును మరోమారు పరిశీలించాలి

- జిల్లా కలెక్టర్‌కు ఎంపీ, ఎమ్మెల్యేలు వినతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా పరిదిలో ఉన్న బోగస్ ఓట్లను మరోమారు పరిశీలించి తొలగించాలని కోరుతూ గురువారము వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్వర్యంలో ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి , ఎమ్మెల్సీ ఇసాక్ బాష కలసి జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలానీ సామున్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ నేతలు తమపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని, బోగస్ ఓట్లను తాము చేర్పిస్తున్నామని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారని తెలిపారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి సూచన మేరకు జిల్లాలో ఓటర్ జాబితా నుంచి బోగస్ ఓట్లను అధికారులు పరిశీలించి తొలగించాలని కోరారు. పారదర్శకంగా స్వచ్ఛీకరణ ఓటరు జాబితా తయారు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు వారు తెలిపారు.



జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇస్తున్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు



జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్

బోర్లకు బిగించిన మీటర్లను తొలగించండి

- రాజకీయాలకు అతీతంగా రైతాంగం పోరాడాలి - ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

వ్యవసాయ బోర్ల వద్ద బిగించిన మీటర్లను తొలగించాలని, రైతులపై భారాలు వేసే వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడాన్ని రైతులు వ్యతిరేకించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ పేర్కొంది. పిలుపునిచ్చింది. శుక్రవారం నంద్యాలలోని నరసింహయ్య భవన్లో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి. రామేశ్వరరావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు టీ. రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి ఏ. రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, సురేష్, వెంకటేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బ రాయుడు, ప్రసాద్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంకు తలవంచిన ముఖ్యమంత్రి జగన్ రాష్ట్ర రైతాంగం ప్రయోజనాలను మరిచి, వారిపై భారాలు వేసేందుకు వ్యవసాయ విద్యుత్ మోటార్ల వద్ద స్మార్ట్ మీటర్లు బిగించే ప్రక్రియ మొదలు పెట్టాడన్నారు. నంద్యాల జిల్లాలో గడివేముల మండలంలో రైతుల అనుమతి తీసుకోకుండానే విద్యుత్ అధికారులు సుమారు 100 మీటర్లు రైతుల పొలాల వద్ద రైతులు లేని సమయంలో బిగించారన్నారు. ఈ విధానం వల్ల రైతులపై అందరిపైనా భారాలు పడుతాయన్నారు. వైఎస్ఆర్ రైతులందరికీ వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు సరఫరా చేసి రైతుల నుంచి మన్ననలు పొందితే , జగన్మోహన్ రెడ్డి మాత్రం మోడీ కార్పొరేట్ విధానాలకు తల వంచి రైతుల గుండెల్లో గుణపం దించేలా వ్యవసాయ మీటర్లు బిగించే ప్రక్రియ మొదలు పెట్టారన్నారు. రైతులందరికీ నష్టం కలిగించే మీటర్ల బిగింపు విధానాన్ని జిల్లాలోని రైతాంగం ముక్తకంఠంతో వ్యతిరేకించాలని, గడివే ముల మండలంలో బిగించిన మీటర్లను తొలగించే వరకు రాజకీయాల కతీతంగా రైతులందరూ కలిసి పోరాడాలని వారు జిల్లా రైతాంగానికి సూచిం చారు. ఇప్పటికే జిల్లాలో కరువు పరిస్థితులు, భాను ప్రభావాల వల్ల సరైన దిగుబడులు రాక, పండిన పంటలకు మద్దతు ధరలు అమలు కాక, సమగ్రమైన పంటల బీమా అమలు కాక, పెరిగిన ధరలతో వ్యవసాయంలో నష్టాలను చవిచూస్తూ చేసిన అప్పులు చెల్లించలేక పడుతున్న రైతుల పైన గోరుచుట్టుపై రోకలి పోటు అన్న చందంగా స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల భారాలు వేసేందుకు కుట్ర పండుతున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు రాబోవు ఎన్నికల్లో రైతాంగం తగిన గుణపాఠం చెప్పాలని వారు కోరారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన క్రీడల అభివృద్ధి అధికారి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిగా ఎం ఎన్ వి రాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్‌కి పూల మొక్కను సమర్పించి మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) నుంచి రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ను వేరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డిసెంబరు 1 నుంచి ఈ ఉత్తర్వులు అమల్లోకి వచ్చాయి శాప్ చీఫ్ కోచ్లు (డిఎస్‌డిఒ లుగా) జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి వ్యవహరిం చనున్నారు. గత ప్రభుత్వం 2018లో యువజన సర్వీసు శాఖను శాప్ విలీనం చేసి ఉన్నారు. మరికొన్ని రోజుల్లో ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభం కానుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి తెలిపారు.

ముస్లిం మైనారిటీలకు పెద్దఎత్తున నిధులు

- ఉర్దూ జూనియర్ కళాశాలకు భూమి పూజ
- పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎంపీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీ విద్యార్థుల కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సామూన్ పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని వైఎస్సార్ నగర్‌లో మైనారిటీ ఉర్దూ కళాశాల, వసతి భవనాలకు సంబంధించిన భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, శాసన మండలి సభ్యులు ఇషాక్ బాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ మాబున్నిసా, జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి, మాజీ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నౌమాన్, నంద్యాల డిస్ట్రిక్ట్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సిబిహ పర్వీన్, ఎంఎస్ఎం ఈ డైరెక్టర్ కాజీ అబ్దుల్ కలాం, మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, కౌన్సిలర్ సావిత్రమ్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కాలేజ్ భవనానికి 1.99 కోట్లు, వర్కింగ్ ఉమెన్ వసతి భవనాలకు 2.10 కోట్లు, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి భవనాలకు రూ.4.21 కోట్లు, ప్రీ మెట్రిక్ బాలుర వసతి భవనాలకు రూ.2.10 కోట్లు, ముస్లిం మైనారిటీల కోసం సద్భా మండపం కోసం రూ.1.40 కోట్లు మొత్తం 11.82 కోట్ల రూపాయలతో భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. నంద్యాల పార్లమెంట్ సభ్యులు బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ఇంతవరకు ముస్లిం మైనారిటీలకు ఏ ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయలేదన్నారు. అందరితో సమానంగా ముస్లిం మైనారిటీలకూ నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాంతమంతా భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చెందాలని కోరారు. ఎమ్మెల్సీ ఇషాక్ బాషా మాట్లాడుతూ ఎన్నో ఇబ్బందులకు గురైన ముస్లిం మైనారిటీల కల నేడు సాకారం అయిందన్నారు. అత్యధిక ముస్లింల జనాభా ఉన్న నంద్యాల ప్రాంతానికి ఆలస్యమైనా ఉర్దూ జూనియర్ కాలేజీ, ఇతర భవనాలు రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీల భవనాలకు సంబంధించి క్యాబినెట్లో ఆమోదింపజేసి మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరైన భవనాలను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను కోరారు. స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల పట్టణ అభివృద్ధిలో భాగంగా ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. మైనార్టీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉర్దూ జూనియర్ కళాశాల, వసతి గృహం, వందమంది ఉపయోగపడే వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, సద్భవన్, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ బాయ్స్ అండ్ గర్ల్స్ హాస్టల్ లను దాదాపు 12 కోట్ల రూపాయల వ్యయంతో నూతన 6 భవనాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించుకున్నామన్నారు. గతంలో మైనారిటీ బాలికలు ఉర్దూ మీడియం జూనియర్ కళాశాలలో చదివేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారి సమస్యను పరిష్కరించేందుకు సొంత నిధులతో ఉర్దూ జూనియర్ కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు జీతాలు ఇవ్వడం జరిగిం దన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఉర్దూ జూనియర్ కళాశాల, వసతిగృహం తదితర సంక్షేమ భవనాలకు నిధులు ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి స్పందించి భవనాల నిర్మాణానికి 12 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని తెలిపారు.



ఉర్దూ కళాశాలకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే, కలెక్టర్ తదితరులు

సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత

- జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డేని నిర్వహి స్తున్నట్లు జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి తెలిపారు. పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగా లలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది మ్యూచువల్ ట్రాన్సుర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. సమస్యలను విన్న జిల్లా ఎస్పీ తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, శుక్రవారం నిర్వహించే పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్య లను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని ఎస్పీ తెలిపారు. విధినిర్వహణలో సిబ్బంది సతమత పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యుటమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఎస్పీ సీసీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తే చర్యలు : డిఇఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

డిశంబర్ 9, 10 తేదీలలో రెండవ శనివారం, ఆదివారాలలో పాఠశాలల్లో తరగతులు నిర్వహిస్తే చర్యలు ఉంటాయని అన్ని పాఠశాలల యాజమాన్యాలను జిల్లా విద్యాశాఖ అధికారి కే సుధాకర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మండల విద్యాశాఖాధికారులు సిఆర్‌పిలు ఈ విషయమై ప్రత్యేక దృష్టిపెట్టి ఆయా మండలాల్లోని పాఠశాలల్లో తరగతులు నిర్వహించకుండ తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి : జడ్పిటిసి

ప్రజాశక్తి -ప్యాపిలి

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని జడ్పిటిసి శ్రీరామరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, మాజీ జెడ్పిటిసి దిలీప్ చక్రవర్తి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో మిషన్ 100 శాతం గోడపత్రికను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతు ఆడపిల్ల చదువు అవనికి వెలుగుఅని, విద్య నేర్చుకుంటే వివేకం పెంచుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి బాలకృష్ణ, మండల విద్యాధికారి వెంకటేశ్వర నాయక్, ఎలక్ట్రికల్ ఏఈ వినయ్ కుమార్ నవీన్ , మద్దయ్య పాల్గొన్నారు.



గోడ పత్రికను విడుదల చేస్తున్న వైసీపీ నాయకులు

విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను పర్మనెంట్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల

రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో వేలాది మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు అహర్నిశలు పనిచేస్తూ విద్యుత్ సంస్థకు ప్రజలకు నిత్యం సేవలందిస్తున్నటు వంటి కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు వి. యేసు రత్నం, జిల్లా కార్యదర్శి ఏ. నాగరాజు, సహాయ కార్యదర్శి వి. బాల వెంకట్, శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారము 10 సంవత్సరాలు పని చేసినటువంటి కార్మికులను వెంటనే పర్మినెంట్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వారిని విద్యుత్ సంస్థలో విలీనం చేయాలని విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు పర్మనెంట్ కార్మికులతో పాటు వైద్య సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించాలన్నారు. పీస్ రేటులో పనిచేసేటువంటి కార్మికులను బిల్ రీడర్స్ ట్రాన్స్ఫార్మర్ కార్మికులు ప్రైవేటు రెవెన్యూ క్యాషియర్స్ ఉద్యోగ భద్రత కల్పించాలని, విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలన్నారు. వారి కుటుంబ ంలో భార్యకు పెన్షన్ ఇవ్వాలని,విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు ఈపీఎఫ్ స్లిప్స్ ఇవ్వాలని,సంవత్సరం సంవత్సరం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేసి వైఎస్ఆర్ ప్రభుత్వం తన మాట నిలబెట్టుకోవాలని కోరారు. పర్మనెంట్ కార్మికులకు పెండింగ్లో ఉన్న పిఆర్సి నిధులను వెంటనే వారికి ఇవ్వాలని, ప్రతినెలా కాంట్రాక్టు పర్మినెంట్ కార్మికులకు ఒకటో తేదీన జీతాలు ఇవ్వాలన్నారు.ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్థను ప్రైవేటీకరణ చేస్తూ ఉద్యోగులు కార్మికులకు తీవ్ర నష్టం చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో ఆందోళనకు సిద్ధం కావాలని కోరారు.



మాట్లాడుతున్న సి ఐ టి యు జిల్లా కార్యదర్శి నాగరాజు

వైసిపి పాలనతో అభివృద్ధి శూన్యం : బిసి



గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి

ప్రజాశక్తి - విలేకరులు

బనగానపల్లె : వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యం అని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొలిమిగుండ్ల మండలంలోని చింతాలయపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బీసీ జనార్ధన్ రెడ్డికి స్థానిక టీడీపీ అంబటి జయలక్ష్మి రెడ్డి, వివేక్ మాజీ మండల ఉపాధ్యక్షులు అంబటి ప్రకాష్ రెడ్డి, జనసేన నాయకులు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిసి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడి డ్రైనేజ్ అక్కడే పేరుకిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే ఏమి పట్టనట్టు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నికల హామీలలో భాగంగా రాయల్టీ చెక్‌పోస్ట్‌ను ఎత్తివేస్తామని చెప్పి, కొట్టం లాగ ఉన్న చెకపోస్ట్‌ను బిల్డింగ్ లాగా కట్టారని అన్నారు. ఇబ్బందుల్లో ఉన్న నాపరాతి పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాల్సింది పోయి మరింత భారం మోపుతోందన్నారు. ఈ సందర్భంగా 6 భవిష్యత్తు గ్యారంటి పథకాల గురించి ప్రజలకు బీసీ జనార్ధన్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

టిడిపిని గెలిపించుకోవాలి : బిసి ఇందిరా



కరపత్రాలను పంపిణీ చేస్తున్న బీసీ ఇందిరా

మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా బనగాన పల్లె పట్టణంలోని కరెంట్ ఆఫీస్ ఏరియాలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్ టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, వార్డు మెంబర్ లాయర్ నాగేంద్ర రెడ్డి, నాయకులు బొబ్బల రామ మద్దిలేటి రెడ్డి, చంద్రారెడ్డి ,మహేశ్వరరెడ్డి ,టిప్ టాప్ కలాం, ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పరిపాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని తెలుగుదేశం పార్టీ డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, ఆయన సతీమణి ధర్మవరం మల్లీశ్వరమ్మ అన్నారు. బేతంచేర్ల పట్టణంలో 13వ వార్డు నందు బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ ప్రజావేదిక కార్యక్రమం వార్డు నాయకులు కౌన్సిలర్ నంద్యాల కుమారి, నంద్యాల మధు, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కమిటీ నాయకులు మేకల నాగరాజు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గూటం శివలి గార్ల అధ్వర్యంలో, బేతంచేర్ల పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి వారి సతీమణి మల్లీశ్వరమ్మ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మహిళలు వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయన్నారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తుకు గ్యారంటీ పథకాల గురించి వివరించారు. నంద్యాల జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రూబెన్, రాష్ట్ర ఎస్టీ సెల్ కమిటీ నాయకులు రవీంద్ర నాయక్, కౌన్సిలర్ రామగోపాల్, అడ్వకేట్ హారుణ్, నారాయణ స్వామి, జగదీష్, విజయ్, రాజులి తదితరులు పాల్గొన్నారు. **పగిద్యాల :** నంద్యాల పార్లమెంటు ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి మండలంలోని పడమర ప్రాతకోట గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 2024 ఎన్నికల్లో టిడిపిని గెలిపింకోవాలని కోరారు. నందికొట్కూర్ నియోజకవర్గ టిడిపి నాయకులు గిత్త జయసూర్య, టిడిపి మండల కన్వీనర్ పలుచని మహేశ్వర్ రెడ్డి, నాయకులు నాగశేషులు , బాలేశ్వర గౌడ్, శంకర్, మా భాష, పగడం శేఖర్, ఇస్మాయిల్, ఖజా, బషీర్, కాశి, ఖాదర్, అశోక్ నాయకులు పాల్గొన్నారు.

త్వరలో శ్రీశైలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

- దేవాదాయ శాఖ మంత్రి

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలంలో త్వరలో సాలు మండపాలు క్యూకాంప్లెక్స్ వంటి పలు అభివృద్ధి పనులను సీఎం చేతుల మీదగా శంకుస్థాపన చేయించాలని నిర్ణయించినట్లుగా దేవాదాయ శాఖ మంత్రి మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఆయన కుటుంబసమేతంగా స్వామి అమ్మవారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వేద ఆశీర్వచనం మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలుకగా శేష వస్త్రాలను జ్ఞాపికను ప్రసాదాలను ఇఒ పెద్దిరాజు అందజేశారు. ఆతరువాత భ్రమరాంబ అతిథి గృహంలో విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలోని 6 ఆలయాలలో వారోత్సవాలు నిర్వహిస్తామని, ప్రధాన ఆలయాలలో ఇప్పటికే మసోత్సవాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. శ్రీశైలం ఆలయ ప్రాకారంపై ఉన్న శిల్పాలను డ్రోన్ కెమెరాతో ఫోటోలు తీసి స్థల పురాణ గ్రంధాన్ని నిపుణులతో తయారు చేయిస్తాం అన్నారు. ఏనుగుల చెరువు కట్టను సుందరీకరణ, పంచమఠాలను అభివృద్ధి చేసి ఉచితంగా బ్యాటరీ కారులో పంచమటాలను భక్తులు దర్శించేలా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. రెడ్డి రాజుల కాలంలో నిర్మించిన పురాతన మెట్లను పునరుద్ధరణ చేయాలని తీర్మానించాం అన్నారు. శ్రీశైలంలో మహాకుంభాభిషేకం పీఠాధిపతుల నిర్ణయం ప్రకారం ఉత్తరాయణంలోనే నిర్వహిస్తామన్నారు. చిన్నపిల్లలకు భగవ ంతుని ముద్రపడేలా కార్టూన్స్ ఏర్పాటు చేయాలని సూచించడం జరిగిం దన్నారు. ఆలయాలలో ఇంజనీరింగ్ క్యాడర్ పెంచడం కోసం చర్యలు తీసు కుని త్వరలోనే క్యాడర్‌ని పెంచుతామని మంత్రి అన్నారు.



మంత్రి దంపతులకు స్వామిఅమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఇఒ

ప్రతి పేదవాడికి పథకాలు : జడ్పిటిసి

ప్రజాశక్తి -ప్యాపిలి

ప్రతి పేదవాని ఇంటికి సంక్షేమ పతకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్షమని జడ్పీటీసీ శ్రీరామ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెంకటే శ్వర రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డి స్థానిక సర్పంచ్ రంగమ్మ, కృష్ణమూర్తి అన్నారు. పోతుదొడ్డి గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పతకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైసీపీ జెండాను ఆవిష్కరించి వారు మాట్లాడారు. హామీలను నెరవేర్చిన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్య క్రమంలో రంగనాయకులు, సుబ్బారాయుడు, భ్రమ్మానంద రెడ్డి, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెట్టు వెంకటేశ్వర రెడ్డి



పంట పొలాలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

భూ పంపిణీకి రైతుల సమక్షంలో సర్వే : జెసి

ప్రజాశక్తి - పాణ్యం

గడివేముల మండలంలోని కొర్రపోలురు గ్రామంలో భూ పంపిణీకి సంబంధించిన పొలాలను, 220 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం చేపడుతున్న ప్రదేశాన్ని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులతో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం అందజేస్తామని, లేకపోతే సాగు కొరకు వేరే చోట సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎంత పొలంఇచ్చారో అంతే పొలాన్ని ఇస్తామన్నారు. తహసిల్దార్ శ్రీనివాసులుతో మాట్లాడుతూ భూ పంపిణీకి సంబంధించిన పంట పొలాలను రైతుల సమక్షంలో సర్వే చేయాలన్నారు. మండలంలో రేషన్ బియ్యని సక్రమంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్‌ను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలిక్ బాషా, డీఎస్ఓ వెంకటరమణ, డిప్యూటీ తహసిల్దార్ గుర్నాథ్, సర్వర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే బిసి



క్షతగ్రాస్తులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న బీసీ జనార్దన్ రెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని దద్దనాల ప్రాజెక్టు సమీపంలో రెండు కార్లు ఢీకొని గాయాలైన వారిని మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి తన సొంత వాహనంలో బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేయించి మానవతాన్ని చాటుకున్నారు. శుక్రవారం బిసి జనార్దన్ రెడ్డి గుత్తి నుండి బనగానపల్లెకు వస్తుండగా మార్గ మధ్యలో దద్దనాల ప్రాజెక్టు సమీపంలో ఎదురు ఎదురుగా కార్లు ఢీకొనడంతో వారికి గాయాలు కాగా వారిని పరామర్శించి సొంత వాహనంలో క్షతగాత్రులను బనగానపల్లె వైద్యశాలకు తరలించి వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ఆర్థర్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

కర్నూలు పట్టణంలోని యస్.యస్.గార్డెన్స్‌లో మారుతి మెగాసిటీ వాస్తవ్యులు లక్ష్మి విమలమ్మ, దుబ్బా మహేశ్వర్ రెడ్డిల ద్వితీయ పుత్రిక ఆధ్యా (మౌనిక) రెడ్డి, గౌతమ్ కుమార్‌రెడ్డిల వివాహనికి. శుక్రవారం నందికొట్కూరు శాసనసభ్యులు తొగురు ఆర్థర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పట్టణ 20 వార్డు కౌన్సిలర్ లక్ష్మి రెడ్డి గారు, విశ్రాంత యల్. ఐ.సి. అధికారి మాధవరం యేసురత్నం, పాములపాడు మండల నాయకులు ముడియాల వెంకట రమణారెడ్డి, తరిగోపుల సురేష్ , తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

వినియోగదారుల హక్కులపై చిత్ర ప్రదర్శన

ప్రజాశక్తి బనగానపల్లె

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వినియోగదారుల హక్కులు,రక్షణ చట్టంపై చిత్రపటము ద్వారా ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్రం విభాగం అధ్యాపకులు రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటో ఎగ్జిబిషన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ స్వర్ణలతాదేవి ప్రారంభించారు. వాణిజ్యశాస్త్రంపై విద్యార్థులు సొంతంగా తయారుచేసిన వినియోగదారుల హక్కులు,రక్షణ చట్టాల గురించి ఏర్పాటుచేసిన వివిధ రకాల చిత్ర పటాలను అధ్యాపకులు పరిశీలించారు. చిత్రపటాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వాణిజ్యశాస్త్రం అధ్యాపకుడు రామకృష్ణ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులను పరిరక్షించడానికి అమలవుతున్న వివిధ చట్టాలలో 1986 సంవత్సరంలో వచ్చిన వినియోగదారు రక్షణ చట్టం అత్యంత ముఖ్యమైన చట్టం అన్నారు. ఈ చట్టం ప్రకారం ప్రతి ఒక్కరు వ్యక్తులు, సంస్థ, కుటుంబం, కంపెనీ.. వస్తువులను, సేవలను కొనుగోలు చేసేందుకు తమ వినియోగదారు హక్కులను ఉపయోగించే హక్కును కలిగివున్నారని తెలిపారు. కొనుగోలుదారుల నుంచి ఏదైనా వస్తువు కొన్నప్పుడు అది నాసిరకం అని తేలితే వారిపై న్యాయపోరాటం చేయడమే వినియోగదారులకు ఉన్న హక్కు అని తెలిపారు. ఈ పోరాటంలో కొనుగోలుదారుడు లేదా



చిత్రపటాలను పరిశీలిస్తున్న అధ్యాపకులు

ఉత్పత్తిదారుడి నుంచి నష్ట పరిహారం పొందే హక్కు ఉంటుందని తెలిపారు. కొనే వస్తువుల్లో , సేవల్లో నాణ్యత, స్వచ్ఛత, ధర వంటివి ఎలా ఉండాలనే సమాచారాన్ని వినియోగదారులు ముందుగా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ క్యూ ఎ సి కోఆర్డినేటర్ డాక్టర్ బడే సాహెబ్,అధ్యాపకులు డాక్టర్ సూర్యనారాయణ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, డాక్టర్ వసుంధరమ్మ, నాగ తిమ్మయ్య, రవి, డాక్టర్ నాగరాజు రెడ్డి,రామన్న,కౌసల్య, డాక్టర్ కోటేశ్వరరావు, వరలక్ష్మి, వహీదా,నాగరాజు, సయ్యద్,సుబ్రహ్మణ్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులు మృతి

ప్రజాశక్తి - ఆత్మకూర్



పార్థివ దేహానికి నివాళుక్ల అర్పిస్తున్న దృశ్యం

ఆత్మకూరు డివిజన్ సిపిఐ కార్యదర్శి జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు గత మూడు రోజుల నుండి అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ గురువారం రాత్రి కర్నూలు ప్రభుత్వ జనరల్ వైద్యశాల నందు చికిత్స పొందుతూ మరణించారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని అర్బన్ కాలనీలో ఆయన నివాసంలో పార్థివ దేహాన్నికి పలువురు ప్రముఖులు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సిపిఐ కార్యాలయం నందు ఆయన పార్థివదేహానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, రఘు రాముడు, ప్రసాద్, భాస్కర్, సుబ్బరాయుడు, శివయ్య, సామన్న, శ్రీనివాసులు, ఎఐఎస్ఎఫ్ ప్రతాప్, శ్రీనివాసులు, బీఎస్పీ స్వాములు, మాలమహానాడు అబ్రహం, ఏఐటీయూసీ సుంకయ్య, శ్రీనివాసులు, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ సుగుణమ్మ, ఏపీ జివిస్ వెంకటరాముడు, ప్రసాద్, ప్రతాప్, వెంకట శివుడు, బిసన్న, టిడిపి నాయకులు గోవిందా రెడ్డి, కేశవరెడ్డి, జెట్టి వేణుగోపాల్. వైసిపి రాష్ట్ర కార్యదర్శి తిమోతి, సిపిఎం నాయకులు ఏసురత్నం, రణధీర్, రామ్ నాయక్, నరసింహ నాయక్, కురుకుంద మా భాష, పాత్రికేయులు ఆంజనేయులు, జోసఫ్ శేఖర్, డేవిడ్, నరసింహులు, సురేష్ అభిమానులు, బంధుమిత్రులు నివాళులు అర్పించారు. సిపిఐ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. దహన సంస్కరణ కోసం సిపిఐ శ్రీనివాసులు సొంత ఊరు కొర్ర పోలూరుకు పార్థివ దేహాన్ని తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శ్రీనివాసులు విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో పనిచేశారని అక్షరాస్యత పొదుపు లక్ష్మి చైతన్య పరిచే కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి కళాకారుడిగా పని చేశారని గుర్తు చేశారు. వివిధ కారణాల రీత్యా ఆయన ఏఐటియుసి కార్మిక సంఘంలో పనిచేయడం జరుగుతుందని అన్నారు కార్యక్రమంలోకార్మికులు, కర్షకులు, ప్రజల సమస్యల కోసం ఎన్నో పోరాటాలు, ఆందోళనలు చేశారని ఆయన ఆకస్మిక మరణం ఎంతో బాధ కలిగిస్తుందని పలువురు సంతాపం తెలియజేశారు. కుటుంబ సభ్యులను ఫోను ద్వారా పరామర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర నాయకులు ఓబులేసు, నాగేశ్వరరావు, తదితరులు శ్రీనివాస్ రావు కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి పరామర్శించారు.

కార్తిక కడ సోమవారానికి కాసింతల క్షేత్రంలో భారీగా ఏర్పాట్లు



వకుల నది ఒడ్డున ఉన్న కాచింతల క్షేత్రం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణ శివార్లలో వకుళ నది ఒడ్డున వెలసిన కాశింతల క్షేత్రంలోనీ కాశీ విశ్వేశ్వర స్వామి కాశీకి ప్రతిరూపముగా ప్రసిద్ధి. క్షేత్రం ఎదుట వకుళనది గలగల పారుతుండగా భక్తులు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ స్వామిని దర్శించుకుంటున్నారు. ప్రతియేట కార్తీక కడ సోమవారం రోజున భక్తులతో క్షేత్రం పోటెత్తుతున్నది. ఆలయానికి ఎదురుగా ఉండే వనంలో పెద్ద చింతకుంట గ్రామ నాయకులు గత 31 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భారీగా తరలివచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ఆళ్లగడ్డ డిఎస్పి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో అర్బన్ సీఐ రమేష్ బాబు, ఎస్సై వెంకట రెడ్డిలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

లక్ష మందికి అన్నదానం : మహాలక్ష్మి సంస్థల అధినేత రంగేశ్వర్ రెడ్డి



కార్తీక కడ సోమవారం సందర్భంగా క్షేత్రానికి ఎదురుగా ఉన్న వనంలో ఈనెల 11న వనభోజనానికి హాజరయ్యే భక్తుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి నట్లు మహాలక్ష్మి సంస్థల అధినేత ఇంజేటి రంగేశ్వరరెడ్డి తెలిపారు. సుమారు లక్ష మంది భక్తులకు అన్నప్రసాదాన్ని అంది ంచాలని నిర్ణయించామన్నారు. గత 31 సంవత్సరాల నుంచి భక్తులకు అన్నప్రసాదాన్ని అందించే అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. భక్తులకు వినోదాన్ని అందించేందుకు రేలారే రేలా తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ కాశీ విశ్వేశ్వర స్వామిని దర్శించి ఎదురుగా ఉన్న వనములో అన్నప్రసాదాన్ని స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రంగేశ్వరరెడ్డి కోరారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఓంకారం సింధుజ

మహిళలకు సురక్షిత వాతావరణంతో భద్రత

ప్రజాశక్తి - పాణ్యం

మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించి నప్పుడే అత్యాచారాల నివారణ సాధ్యమని శాంతిరాం మెడికల్ కళాశాల చికిత్స విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఓంకారం సింధుజ పేర్కొన్నారు. మహిళలపై లైంగిక వేధింపులు, నివారణ అంశంపై శుక్రవారం ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించాలన్నారు. మహిళల గొంతులను వేదికగా అందించడం ద్వారా మహిళా సాధికారత సాధ్యమన్నారు. దుర్భాషలతో వేధించడం, చూస్తున్నట్లు వ్యక్తిని అవమానించడం, ఇబ్బంది పడే చర్యలకు పాల్పడడం వంటివి లైంగిక వేధింపుల కిందికి వస్తాయన్నారు. మహిళా అనుమతి లేకుండా చేసే ప్రతి పని లైంగిక వేధింపులేనన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్, డీన్ డాక్టర్ అశోక్ కుమార్, ఐసిసి చైర్మన్ డాక్టర్ సోఫియా ప్రియదర్శిని, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సత్య ప్రకాష్, విద్యార్థినీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పశువులకు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

ప్రజాశక్తి - పాములపాడు

పశువులకు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశువైద్యాధికారి భాస్కర్ తెలిపారు. శుక్రవారం భానకచర్ల గ్రామంలో గొంతువాపు, జబ్బ వాపు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధి రాకముందే రైతులు జాగ్రత్తలు పాటించి ముందుగానే టీకాలు వేయించాలన్నారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా 60 ఆవులు ,ఎద్దులకు జబ్బ వాపు టీకాలు, 80 గేదెలకు, దూడలకు గొంతు వాపు టీకాలు వేసినట్లు తెలిపారు. శనివారం భానుముక్కల గ్రామంలో టీకాలు వేనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి అనిమల్ ,హస్బంబ్రీ అసిస్టెంట్ ప్రసన్న ,లక్ష్మి , మనీష్ ఆనంద్ పాల్గొన్నారు



టీకాలు వేస్తున్న దృశ్యం

డాక్యుమెంట్స్ పోయినవి

నంద్యాల మండలం పుసులూరు గ్రామానికి చెందిన దండే రమణమ్మ (W/o దండే జమాలయ్య) పుసులూరు గ్రామం నుండి నంద్యాలకు ఆటోలో ప్రయాణిస్తుండగా (డాక్యుమెంట్స్ నెంబర్ 1037/2017) విలువైన డాక్యుమెంట్స్ కలిగిన బ్యాగు ఎక్కడో పడిపోయింది. బ్యాగు ఎవరికైనా దొరికినట్లయితే దయచేసి ఈ క్రింది మొబైల్ నెంబర్ కు ఫోన్ చేసి తెలుపగలరు. 96762054157.



సురేంద్ర కుమార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న ఉపాధి కూలీలు

రైతులకు ఉపయోగపడే పనులు చేయండి

ప్రజాశక్తి - పగిడ్యాల

ప్రతి పని రైతులకు ఉపయోగపడే పనులను చేపట్టాలని అంబుడ్స్ పర్సన్ సురేంద్ర కుమార్ ఉపాధి సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబుడ్స్ పర్సన్ సురేంద్ర కుమార్ మాట్లాడారు. జాతీయ ఉపాధి పనులను రైతులకు అవసరమయ్యే పనులు చేస్తే రైతులకు ఉపయోగపడుతుందన్నారు. ప్రతిరోజు నాణ్యమైన పనులు కొలతలతో చేసినప్పుడే ప్రతిరోజు రూ 272 వేతనం వస్తుందన్నారు. నీటిలు ఇచ్చిన కొలతల మేరకు తప్పనిసరిగా పని చేయాలని ఉపాధి కూలీలకు సూ చించారు. ఉపాధి కూలీలు తమకు రోజుకు రూ. 350 వేతనం పెంచాలని ఉపాధి కూలీలు అంబుడ్స్ పర్సన్ సురేంద్ర కుమార్‌కు విన్నవించారు. అనంతరం ఉపాధి కూలీలు సురేంద్ర కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో మద్దిలేటి, ఈసీ అశోక్, టి ఏ శ్రీకాంత్ మేటీలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో ఉండి సలహాలివ్వండి : ఎడి

ప్రజాశక్తి - చాగలమర్రి

గ్రామాల్లో వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉంటూ రైతులకు సలహాలివ్వాలని వ్యవసాయశాఖ ఆళ్లగడ్డ ఏడీ రామ్మోహన్రెడ్డి. తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని మండల వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహామండలి సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రబీ, ఖరీఫ్ సీజన్లలో సాగు చేసి పంటలకు ఈ క్రాప్ నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ సరైన రీతిలో సలహాలూ, సూచనలివ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ఏవో రంగనేతాజీ ఏఈవో మంజుల పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల ఆర్‌డిటి ఔదార్యం

- 84 మంది విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి - రుద్రవరం

మండల పరిధిలోని పెద్దకంబలూరు ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల పట్ల ఆర్‌డిటి సంస్థ తన ఔదార్యాన్ని చాటుకుంది. శుక్రవారం పెద్ద కంబలూరు ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 84 మంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ఆర్‌డిటి సంస్థ రీజినల్ డైరెక్టర్ పుష్ప లత సైకిళ్లను అందజేశారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది నరసింహుడు అధ్యక్షతన ఎంఈఓ కోటయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామస్తుల కోరిక మేరకు విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థుల అభ్యున్నతి కోసం ఇదివరకు పలు క్రీడాకారులలో నైపుణ్యతను చాటిన విద్యా ర్థులను ఆర్‌డిటి సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి పైస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచేందుకు విద్యార్థులను పంపించడం జరిగిందని అన్నారు. విద్యతో పాటు విద్యార్థులు శారీరకంగా మానసికంగా అభివృద్ధి చెందేందుకుగాను ఆర్‌డిటి



శతకములూరులో సైకిల్ పంపిణీ చేస్తున్న ఆర్డిటి అధికారులు

ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలను చేపట్టేందుకు ముందుంటా మన్నారు. పెద్ద కంబలూరు గ్రామ విద్యార్థుల స్థితి గతులను బట్టి ఆర్‌డిటి సంస్థ ముందుకు వచ్చి ఎన్నో సహాయ సహకారాలను అందించినందుకు గాను గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిటి ఏరియా మేనేజర్ వేమయ్య, ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య, సిపిఐ మండల అధ్యక్షుడు బాల నరసింహుడు, పాఠశాల సిబ్బంది, సిపిఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మినుములో సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలి : చైర్మన్



మాట్లాడుతున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలో ప్రస్తుతం ఉన్న పంటలు మినుము పంట పైన సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, రబీ పంట నమోదు చేయించుకో వాలని రైతులకు ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బాలస్వామి, అర్బన్ ఆర్‌బికే చైర్మన్ మహబూబ్బాషాలు సూచించారు. శుక్రవారం నాడు ఆత్మకురు మండలంలోని స్థానిక రైతు భరోసా కేంద్రంలో నిర్వహించిన వ్యవసాయ సలహా మండలి సమావేశానికి వ్యవసాయ శాఖ అనుబంధ శాఖలు అధికా రులు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఉద్యానవనంలో పంటలు సాగు చేసి రైతులకు రాయితీపై తైవాన్ స్ప్రేయర్లు మినీ ట్రాక్టర్లు తదితర వస్తువులను సబ్సిడీపై అందజేయడం జరుగుతుందన్నారు. అంతకుముందు ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బాలస్వామి, అర్బన్ ఆర్‌బికే చైర్మన్ మహబూబ్బాషాలు మాట్లాడారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ అధికారి రవిశంకర్ పట్టు పరిశ్రమ శాఖ అధికారి అరుణ మత్స్యశాఖ అధికారి భరతుల నాయక్, ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-ఆళ్లగడ్డ: ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 512 రద్దు చేయాలని కోరుతూ ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం స్థానిక కోర్టు ఆవరణంలో నిరసన ప్రదర్శన చేశారు. సీనియర్ న్యాయవాది శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం జీవో 512 ను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. ఈ జీవో వల్ల భూముల హక్కులపై ఏవైనా తప్పులు జరిగితే హక్కుదారులు న్యాయస్థానంలో పోరాడే అవకాశాన్ని కోల్పోతారన్నారు. బాధిత భూ యజమానుల ప్రాథమిక హక్కులను ప్రభుత్వం కాల రాస్తుందన్నారు. న్యాయవాదులు రమణయ్య, సుబ్బ రామిరెడ్డి, మురళీధర్ గౌడ్, గోపాల్ రెడ్డి, రామిరెడ్డి, నేరెళ్ల మురళీమోహన్ , సరిత, షఫ్రక్ , హెచ్చివి శేఖర్ బాబు, సుబ్బయ్య, షాహినా బేగం, విజయ్, రామచంద్ర యాదవ్, వెంకటేశ్వర్లు, గౌస్, నరసింహారెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



నిరసన చేస్తున్న న్యాయవాదులు

ఆలయానికి తాగునీటి సౌకర్యం

ప్రజాశక్తి - ఆత్మకూరు

వెలుగోడు వాల్మీకి గుడికి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి సహకారంతో తాగునీటి సౌకర్యం కల్పించారని వైసిపి నాయకులు మోత్కూరు బోగోలు సుదర్శన్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి కొళాయి కనెక్షన్ కోసం ఎదురుచూస్తున్న బీసీ వాల్మీకి సంఘ నాయ కులు కలను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి నెరవేర్చారన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘాలు సంఘ నాయకులు రంగయ్య, బోయ సుంకన్న, బోగోలు సుభాష్ శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.



గృహప్రవేశం నిర్వహిస్తున్న రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు

సాంప్రదాయబద్ధంగా అటవీ అధికారుల నూతన గృహ ప్రవేశాలు

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం అటవీశాఖ కార్యాలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మిం చిన రేంజ్ అధికారి, సెక్షన్ అధికారి క్వార్టర్స్ నూతన భవనాలను సాంప్ర దాయ బద్ధంగా శుక్రవారం గృహప్రవేశాలు చేశారు. ప్రభుత్వము అటవీశాఖ అధికారి సెక్షన్ అధికారి కార్యాలయం ప్రారంభంలో నివాసం ఉండేందుకు క్వార్టర్స్ నూతన భవనాలను నిర్మించింది. ఇందులో భాగంగా రేంజ్ అధికారి క్వార్టర్ నూతన భవనంలో రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు సాంప్రదాయ బద్ధంగా పండితుడుతో వేదమంత్రాలతో పూజా కార్యక్రమంలో నిర్వహించి గృహప్రవేశం చేశారు. అలాగే సెక్షన్ అధికారి క్వార్టర్ నూతన భవనంలో సెక్షన్ అధికారి నాగరాజు సాంప్రదాయ బద్ధంగా చర్చి ఫాదర్ తో ప్రార్థన నిర్వహించి గృహప్రవేశం చేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిధులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి : ఎఓ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ: రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను తప్పకుండా పాటించాలని ఏవో సునీత అన్నారు. శుక్రవారం దొర్నిపాడు రైతు భరోసా కేంద్రం నందు మండలస్థాయి సలహా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏ.ఓ మాట్లాడుతూ రబీ సీజన్లో సాగుచేసిన పంటలను రైతులు తప్పనిసరిగా ఈ– పంట నందు నమోదు చేసుకోవాలన్నారు. పంట కోత ప్రయోగాల దిగుబడుల గూర్చి చర్చించడంతో పాటు పత్తి పంటలో వచ్చు గులాబీ రంగు పురుగు, జొన్న పంటలో వచ్చే కత్తెర పురుగును అరికట్టడానికి పాటించవలసిన యాజమాన్య పద్ధతుల గూర్చి చర్చించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల స్థాయి సలహా కమిటీ సభ్యులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఎఓ సునీత

ధర్నాను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - ప్యాపిలి

ఈ నెల 14, 15న ఆశ వర్కర్ల సమస్యలపై కలెక్టరేట్ దగ్గర జరిగే 36 గంటల ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నాయకులు శివరాం, మండల కార్యదర్శి రహిమాన్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని జలదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎం.పి. హెచ్. ఈ.ఓ షమీ అల్లాహ్,సూపర్వైజర్ దీవనమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్స్‌కి కనీస వేతనాలు చెల్లించాలని, పని భారాన్ని తగ్గించాలని,ప్రభుత్వ సెలవులు,రిటైర్మెంట్ బెనిఫిట్స్,గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు,ఆశా నియామకాలలో రాజకీయ జోక్యం అరికట్టాలని,ప్రభుత్వమే నియామకాలు చేపట్టాలని, రిటైర్మెం ట్ కాలాన్ని 62 ఏళ్లకు పెంచాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇచ్చిన తర్వాతే రిటైర్మెంట్ చేయాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని,మరణించిన వారి కుటుంబంలో అర్హులైన వారిని ఆశాలుగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆశాలు 18 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని ప్రభుత్వం వారి సేవలను గుర్తించి కార్మికులుగా గుర్తించాలని ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్పు చేయాలన్నారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని లేనియెడల నిరవధిక సమ్మె తప్పదని హెచ్చరిం చారు. సిఐటియు నాయకులు సి.రాము, శ్రీను, సునీత, రేణుక, సుజాత,రామలక్ష్మి, నాగవేణి,దేవమ్మ, ఎలీషమ్మ,గుర్రమ్మ,రాధ తదితర ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



సూపర్వైజర్ కు వినతి పత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు

టిడిపి నుండి వైసిపిలోకి చేరిక

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

హరిజన మత్స్యకార సంఘానికి చెందిన ముప్పై కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలోకి చేరడం జరిగిందని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిద్ధం శివరామయ్య పేర్కొన్నారు. నంద్యాల మండలం బిళ్ళలాపురం గ్రామం హరిజన మత్స్యకార సంఘానికి చెందిన 30 కుటుంబాలు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సిద్ధం శివరాం, సుబ్బయ్య ఆధ్వర్యంలో శుక్రవారం టిడిపిని వీడి వైసిపిలో చేరారు. వీరికి ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్సీపీ కుటుంబంలో చేరడం అభినందనీయం అన్నారు. టిడిపికి వీరవిదేయులైన వీరు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పాలన ఆకర్షితులై పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. నేటినుండి మీ సమస్య తన సమస్యగా గుర్తించి పరిష్కరిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని భారీ మెజరిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దిబ్బన్న, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, బండి చిన్న ఓబులేసు, లక్ష్మి నారాయణ, ఓబయ్య, రాజశేఖర్, పుష్ప రాజ్, స్వామిదాస్, కృష్ణ, తదితరుల పాల్గొన్నారు.



వైయస్సార్సీపి కండువా కప్పుకున్న ముప్పై 30 కుటుంబాలు

వైసిపి నుండి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - పాణ్యం : గడివేముల మండలంలోని గ్రామానికి చెందిన వైసీపీకి చెందిన 10 కుటుంబాలు గడిగ రేవుల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కంది శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం వైసిపిలో చేరాయి. పాణ్యం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత్ర రెడ్డి, నందికొట్కూర్ టిడిపి ఇన్చార్జ్ గౌరు వెంకటరెడ్డి సమక్షంలో వైసిపి నుండి వెంకటరమణ, నారాయణ, జంబులయ్య, చాకలి రాముడు, ఈశ్వరయ్య, మోత్కూరు నాగశేషులు, బొజ్జ వెంకటయ్య తదితరులకుటుంబాలు వైసిపి పార్టీని వేడి తెలుగుదేశం పార్టీ చేరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మొన్న స్వామి, చంద్రుడు, రవి, జమ్మలయ్య తదితరులు పాల్గొన్నారు.



వైసిపి నుండి టీడీపీలో చేరిన నేతలు

డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రక్త పరీక్షలు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకము (ఎన్ఎస్ఎస్) మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం హిమోగ్లోబిన్ పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. బి. బుచ్చ య్య పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి విద్యార్థి తన శరీరం లోని రక్తపు శాతాన్ని తెలుసుకొని తక్కువ శాతం కలిగిన వారు మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్. కె.రాజన్న రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ ఎస్.మహేశ్వర్ రెడ్డి, అధ్యాపకులు పద్మ, బాలు,పూర్ణేశ్వర్ రెడ్డి, శర్మ,షాహిదా, కళ్యాణి, శష్మ సిబ్బంది పాల్గొన్నారు.



డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తపరీక్షలు చేయించుకు ంటున్న అధ్యాపకులు, విద్యార్థులు